గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 • సంచిక 4 • జూలై 2025 • వెల రూ.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు


# నిబద్ధత

## ప్రత్యేక సంచిక





Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
Uplift your spirit from Within
Through celebrations and challenges, feel the comfort and confidence all day long.
Unleash your true self with Ramraj Banians.
Shreyas Iyer - Cricketer
SCAN QR CODE FOR STORE LOCATION
SUKRA SUPER FINE COTTON VESTS
ROMEX SUPERIOR BANIANS
RISE-UP PREMIUM BANIANS
ACOSTE LUXURY INNERWEARS
Breeze Eye Let Vests
WinStripe STRIPED BANIANS
ARCHERY GYM VEST
COMPACT PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in



గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి
ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ దేనిలో నైనా నిబద్ధతతో
కృషి చేయగల మార్గాలను విశదీకరిస్తూ, జీవితంలో మహోన్నత
విజయాలను సాధించేందుకు తగిన మార్గాలను సూచించే
నిబద్ధత
ప్రత్యేక సంచిక
అనే ఉపయుక్తమైన
పుస్తకాన్ని
మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా
భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

జీవితంలో ఎప్పుడూ ఆసక్తి తగ్గకుండా ఉండాలంటే, మనం చేస్తుండే పనులలో నిబద్ధత ఉండాలి. డబ్బు, పేరుప్రఖ్యాతులు మరియు వేరే ఏవిధమైన ఎదురుచూపు లేకుండా ఒక పనిలో మనం మునిగిపోతున్నట్లయితే, అది అందించే సంతోషానికి అవధులు లేవు. ఒక ప్రముఖ రచయిత వివరించిన తమ అనుభవాన్ని చదివాను. చిన్న పనిని కూడ నిబద్ధతతో చేయాల్సిన ఆవశ్యకతను వారి యొక్క అనుభవం అవగతం చేస్తోంది.

ఒక మహానగరంలో దారి ప్రక్కనున్న ఒక పుస్తకాల దుకాణంలో ఒక పెద్దాయన, పిల్లలకు సంబంధించిన పుస్తకాలను వెదికి, వెదికి కొనుక్కుంటున్నాడు. చాలా జాగ్రత్తగా పుస్తకాలను వెదుకుతూ తీసుకుంటున్న అతనితో, ''ఎవరికోసం ఈ పుస్తకాలను కొంటున్నారు'' అని రచయిత ప్రశ్నించాడు. ''నా మనుమడికి రోజూ ఏదో ఒక పుస్తకాన్ని చదివి వినిపిస్తుంటాను. అందుకే ఈ పుస్తకాలను కొంటున్నాను'' అని బదులిచ్చాడు ఆ పెద్దాయన.

''అమెరికాలో ఉంటోన్న మా అబ్బాయి బిడ్డకు, అదే మా మనుమడికి ఎనిమిదేళ్ళు నిండాయి. మాతృభాషను ఇంట్లో తప్ప బయట మాట్లాడేందుకు కుదరదు కాబట్టి, మా మనుమడికి ఆంగ్లం భాషలాగ తన మాతృభాష తెలుగును మాట్లాడటానికి, వ్రాయడానికి, చదవడానికి తెలియడం లేదు. అయితే రోజూ ఒక గంటపాటు ఈ పుస్తకాలను మా మనుమడికి చదివి వినిపిస్తుంటాను. సాధ్యమైనంత వరకు పిల్లల కథలనే చదువుతుంటాను. ఈవిధంగా చేయడం వలన మా మనుమడితో మాట్లాడేందుకు, తనను అర్థం చేసుకునేందుకు కుదురుతోంది.

అలాగే ఈ కథలను చదువుతున్నప్పుడు, నేనే ఒక చిన్నారిగా మారిపోయిన సంతోషం లభిస్తోంది. ఇందుకోసమే ఆసక్తితో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటున్నాను. స్కైప్ వీడియో ద్వారా రోజూ మా మనుమడితో మాట్లాడుతున్నాను.

కెమెరా ముందు కూర్చుని మా మనుమడికి అర్థమయ్యేవిధంగా కథను చెప్పేందుకు, నేను రోజూ తగిన ప్రయత్నాలను చేస్తుంటాను. మా మనుమడు కూడ ఇప్పుడు మాతృభాష తెలుగులో చక్కగా మాట్లాడుతున్నాడు. పదవీ విరమణ పొంది, ఇంట్లో ఉంటోన్న నాకు, ఇదొక నిబద్ధతతో కూడిన పనిగా ఉంటోంది.

కథల నుంచి మెల్లమెల్లగా ముందుకెళుతూ పొడుపు కథలు, నానుడిలు, సాహితీగేయాలు వంటివాటిని వివరించి చెబుతున్నాను. ఎటువంటి కారణం చేతనైనా నా మనుమడు మాతృభాషను మరచిపోకూడదు. అందుకోసం నావల్లనైన ఒక చిన్న ప్రయత్నం ఇది. ఈ ప్రయత్నాన్ని నిబద్ధతతో చేస్తున్నాను''అంటూ పెద్దాయన ఆ రచయితకు వివరించాడు.

ఒక తాత యొక్క నిబద్ధత, మాతృభాషను తరువాతి తరానికి చేరవేస్తోంది. తరాల అంతరాన్ని తగ్గిస్తోంది. ఎక్కడో విదేశంలోనున్న మనుమడితో మాట్లాడేందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయన నేర్చుకోవడం జరిగింది. ఒక గంట సమయాన్ని అత్యుత్తమమైన అనుభవంలాగ మార్చేందుకు ఆయన మంచి కథల పుస్తకాలను వెదికి వెదికి కొంటున్నాడు. తన మనుమడితో వీడియోకాల్‌లో మాట్లాడేందుకు ముందు, అందుకు తగిన కసరత్తును చేస్తున్నాడు. ఒక గంట పాటు చేయాల్సిన ఆ పని ఉత్తమంగా ఉండాలనుకుంటూ ఆయన నిబద్ధతతో చేస్తుండే కార్యనిర్వహణే, ఆ ఎనిమిదేళ్ళ బాలుడు మాతృభాషను చక్కగా నేర్చుకునేందుకు తోడ్పడుతోంది. ఇదే నిబద్ధతకు లభించే ఫలితం.

'లక్ష్యంతో ఉంటుండేవారే జీవితంలో అనుకున్నవి సాధిస్తారు' అనేది ఒక ఊహ. తమ లక్ష్యాన్ని సాధించేందుకు నిబద్ధతతో కృషి చేస్తుండేవారే విజయాన్ని సాధిస్తుంటారు. నిబద్ధతలేని లక్ష్యం ఒక పగటికల. కళ్ళు తెరవగానే కనిపించకుండా పోతుంటుంది.

రామ్‌రాజ్ కాటన్ సంస్థ నాలుగు దశాబ్దాలను దాటుకుని లక్ష్యంతో తన విజయపథాన్ని కొనసాగిస్తోంది. పారిశ్రామిక రంగాలలో ఉంటూ ఉండేవారందరికీ, తమ యొక్క సంస్థ అత్యుత్తమ సంస్థగా అభివృద్ధి చెందాలనే లక్ష్యం ఉంటుంటుంది. అయితే, అది నెరవేరాలంటే, వ్యవస్థాపకులు మాత్రమే నిబద్ధతతో కృషి చేసినందువలన విజయం లభించదు. సంస్థలో విధులను నిర్వహిస్తోన్నవారందరూ ఒకే ధ్యేయముతో కృషి చేసినప్పుడే లక్ష్యాన్ని సాధించేందుకు కుదురుతుంది.

'వాడకందారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలి'అనే సంస్థ యొక్క లక్ష్యాన్ని, తమ హృదయాలలో పదిలపరుచుకుని గత నలభై సంవత్సరాలకు పైగా నాతో చేతులు కలిపి అంకితభావంతో కృషి చేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 30 సంవత్సరాలు, 25 సంవత్సరాలు, 15 సంవత్సరాలు అంటూ రామ్‌రాజ్ సంస్థతోపాటు పయనిస్తోన్నవారికి కృతజ్ఞతలను తెలియజేస్తూ, ఒక అభినందన లేఖను నేను వ్రాశాను. ఆ ఉత్తరాన్ని వ్రాస్తున్నప్పుడు, వారిలో ఒక్కొక్కరి అంకితభావాన్ని, కఠోరశ్రమను తలుచుకుని ఆనందపరవశుడనైపోయాను. అది నిబద్ధతతో కూడిన పయనం.



పరిశ్రమ పట్ల భక్తిభావం, నిబద్ధతతో కూడిన అవిరళ కృషి మమ్ములను ఏకం చేస్తోంది. 40 సంవత్సరాలకు ముందు ఒంటరివ్యక్తిగా పంచెల విక్రయాలను ప్రారంభించినప్పుడు, నాలోవున్న నిబద్ధత, కాలగమనంలో ఎన్నోరెట్లు పెరుగుతూనేవుంది. 'చేసిన పనినే తిరిగి తిరిగి చేస్తున్నాం'అంటూ ఒక్కసారి కూడ అనిపించలేదు. ఈ పనిలో ఇంకా ఏమేమి నూతన ఆవిష్కరణలను చేయవచ్చుననే ఉద్వేగమే ముందుకు నడిపిస్తోంది. నమ్మకంతో రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులను కొంటుండే వాడకందారులు మానసికతృప్తిని పొందేందుకు తగిన విధంగా కృషి చేయాలనే విషయాన్ని ఉద్యోగులకు చెబుతుంటాను. వారు నిబద్ధతతో నిరంతర కృషి చేస్తూ, సంస్థ యొక్క అభివృద్ధికి ప్రక్కబలంగా ఉంటున్నారు.

ఒక వస్తువును విక్రయించడం మాత్రమే మన లక్ష్యంగా ఉన్నట్లయితే, ఆరోజు విజయవంతంగా వ్యాపారాన్ని చేయవచ్చు. కానీ, వస్తువు నాణ్యతతో లేనప్పుడు, వాడకందారులు మరలా దుకాణం వైపుకే రావడమనేది జరుగదు. ఒక్కొక్కరినీ నిరంతర వాడకందారులుగా మార్చేందుకు నాణ్యతే పునాదిగా ఉంటుంటుంది. నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేసి విక్రయించాలనేదే మన లక్ష్యంగా ఉండాలని నొక్కి చెబుతుంటాను. మన ఉత్పత్తులు వాడకందారులను గౌరవనీయులుగా భావించేవిధంగా చేయాలి. 'వార్షిక ఆదాయంతో సంస్థ యొక్క అభివృద్ధిని అంచనా వేయడంకంటే, వాడకందారుల మానసికతృప్తిని అనుసరించి అంచనా వేయడమే సరైనది'అనేది నా యొక్క ప్రగాఢ విశ్వాసం. ఇందుకోసం నిబద్ధతతో సమిష్టిగా నిరంతర కృషిని చేస్తున్నాము.

'చేనేత కార్మికుల జీవితాల ఉన్నతికి మనం కృషి చేస్తున్నాం' అనే భావనను నా మనస్సులో బలపరుచుకోవడం వలన, నా మనస్సులో పరిశ్రమ పట్ల నిబద్ధత బలపడుతూవచ్చింది. రామ్‌రాజ్ కాటన్ సంస్థలో పని చేస్తోన్న ఒక్కొక్కరిలో ఈ భావన, వారి యొక్క పనులలో ప్రతిఫలించాలని కోరుకుంటున్నాను. నిరంతర కృషితో చేస్తుండేవారి అభివృద్ధికి సంస్థ ప్రక్కబలంగా ఉంటుంది. సంస్థ అభివృద్ధిలో వారి యొక్క కృషి ఉంటుంది.

15 సంవత్సరాలకు ఒకసారి తరాల మార్పు జరుగుతుంటుందని అంటుంటారు. ఆవిధంగా చూసినప్పుడు, మూడవ తరానికి చెందిన వారు ప్రస్తుతం రామ్‌రాజ్‌కాటన్ సంస్థలో విధులను నిర్వహిస్తున్నారు. ఇది బంధాలకు మేలైన బంధం. ఇది కొనసాగేందుకు, బలపడేందుకు వృత్తిపట్లనున్న అంకితభావమే తల్లివేరుగా ఉంటోంది. ఏ పనిలోనైనా నిబద్ధతతో పని చేసినట్లయితే సంతోషానందాలు, పురోభివృద్ధి ఖచ్చితంగా లభిస్తుంటాయనే విషయాన్ని ఈ నెల 'తేటతెలుపు భావనలు' పాఠకులకు అవగతం చేస్తుంది. మీ పనిలో నిబద్ధతతో విజయశిఖరాన్ని అందుకునేందుకు కృషి చేయగలరు. శుభాకాంక్షలు.



The Culturepreneur

**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్. నాగరాజన్**

**వ్యవస్థాపకులు**

**రామ్‌రాజ్ కాటన్**

# నిబద్ధతతో ఉంటుండటాన్ని

వడ్రంగి పనులను చేస్తోన్న ఒక నిరుపేద ఉన్నాడు. తక్కువ సంపాదనతో జీవితాన్ని నెట్టుకుని రావడం జరుగుతోంది. ప్రతిరోజూ కష్టాలే. చేతికి అందుతోన్న డబ్బులతో అతను, అతని భార్య, ఇద్దరి పిల్లల ఆకలిని తీర్చడమనేది కష్టంగా ఉంటోన్న పరిస్థితులు.

ఒకరోజు వీధిలో నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు, ఒక పాతనాణెం అతనికి దొరికింది. ఆ నాణేనికి మధ్యలో ఒక చిన్న చిల్లి ఉన్నది. 'ఆ కాలానికి చెందిన నాణేలు చిల్లులతో ఉంటుంటాయి. ఆవిధంగా చిల్లివున్న నాణెం దొరకడమనేది చాలా అదృష్టం'అంటూ కొన్నేళ్ళక్రితం అతని స్నేహితుడైన ఒక జోస్యుడు చెప్పడం జరిగింది. ఆ విషయం అతని మనస్సులో బలంగా ముద్రితమయ్యింది. అందుకు అతను, 'ఇకపై అదృష్టం నన్ను వెదుక్కుంటూ వస్తుంది. నేను ధనవంతునిగా మారిపోతాను'అని భావించాడు.

ఆ నాణేన్ని తన జేబులో పెట్టుకున్నాడు.

ఆరోజు అతనికి మిగతారోజులకంటే అధికమైన పనితోపాటు అధిక ఆదాయం లభించింది. 'ఇదంతా ఈ నాణెం దొరికినందువల్ల సాధ్యమవుతోంది'అని మనఃస్ఫూర్తిగా నమ్మాడు. ఇంటికి వెళ్ళగానే తన భార్యకు ఈ సంగతిని గురించి వివరించి చెప్పి, ఒక పాత పట్టువస్త్రంతో ఒక అందమైన సంచిలాగ తయారుచేసి, అందులో ఈ నాణేన్ని భద్రంగా దాచిపెట్టాడు. అతని వడ్రంగి పనిముట్టులతోపాటు ఈ సంచి కూడ ఉంటుంది. రోజూ పనికి వెళ్తున్నప్పుడు, దానిని తాకి చూసుకుంటుంటాడు. దానిని బయటకు తీయడు.

కొన్ని నెలలలో అతని ఆదాయం బాగా పెరిగింది. అప్పటివరకు కూలిపనులను చేస్తోన్న అతను, కొంతమంది దగ్గర అప్పు తీసుకుని, సొంతగా కార్ఖానాను (వర్క్‌షాప్) ప్రారంభించాడు. అతని పనితనాన్ని చూసి, పొరుగూరుల నుంచి కూడ అవకాశాలు రావడం మొదలయ్యింది. ఆ యా పనులను చేసేందుకు కొంతమంది పనివాళ్ళను నియమించాడు. అలాగే తన ఉత్పత్తులను విక్రయించేందుకు ఒక దుకాణాన్ని ప్రారంభించాడు. కొన్ని సంవత్సరాలలో ప్రక్కనున్న నగరాలలో కూడ శాఖలను మొదలుపెట్టడం జరిగింది. కొన్ని సంవత్సరాలలో అతను, ఆ నగరంలో అధికంగా సంపాయించే పారిశ్రామికవేత్తలలో ఒకరుగా మారిపోయాడు.

అతని ఆనందానికి అవధులు లేవు.

ఒక సెలవు రోజులో విశ్రాంతిగా కూర్చుని, భార్యాబిడ్డలతో తన జీవితాన్ని గురించి మాట్లాడసాగాడు. 'చిల్లిపడిన ఆ నాణెం ఒక్క క్షణం కూడ నా నుంచి విడిపోలేదు. ఇదంతా ఆ నాణెం అందించిన అదృష్టమే! ఎన్నో సంవత్సరాల తదనంతరం ఇప్పుడే నేను దానిని చూడబోతున్నాను''అంటూ పట్టుసంచిలోని నాణేన్ని తీసి చూసిన అతనికి విభ్రాంతి.

ఆ నాణేనికి చిల్లి లేదు.

''ఏమైంది?!''అంటూ సందిగ్ధతతో తన భార్యవైపు చూశాడు.

అతని భార్య తడబడుతూ, ''నన్ను క్షమించండి. ఆ పట్టుసంచి మురికిగా ఉన్నదని, దానిని ఉతికేందుకు బయటకు తీసుకెళ్ళి విదిలించాను. అందులోని నాణెం కింద పడిపోయింది. ఎంతగా వెదికినప్పటికీ దొరకలేదు. నేనే, ఆ నాణెం కొలతలోనున్న ఇంకొక నాణేన్ని సంచిలో పెట్టాను''అని జరిగిన విషయాన్ని చెప్పింది.


''ఇదెప్పుడు జరిగింది?''అని ప్రశ్నించాడు.

''ఆ నాణెం దొరికిన ఒక వారంరోజుల తరువాత...''అని చెప్పింది.

అతను ప్రశాంతంగా నవ్వాడు. అతని మనస్సు గతంలోకి వెళ్ళింది.



# ఈ విధంగా గ్రహించవచ్చు!



''ప్రారంభంలో ఎలాగైనా కొంచెం ఆదాయం లభిస్తే చాలనుకుంటూ కృషి చేశాను. అప్పుడు ఎటువంటి నిబద్ధత లేకుండా పనులను చేశాను. ఎప్పుడైతే నా పని పట్ల శ్రద్ధను, నిబద్ధతను చూపించడాన్ని మొదలుపెట్టానో, అప్పుడే నా జీవితం మారిపోయింది. నిజం చెప్పాలంటే, అదృష్టాన్ని అందించింది ఆ నాణెం కాదు. నా యొక్క నిబద్ధత, నిరంతర కృషే అనే విషయాన్ని అవగతం చేసుకున్నాను''అంటూ తన కుటుంబసభ్యులకు వివరించాడు.

ఒకరు చేసే పని, వ్యాపారం లేక పరిశ్రమలో అతనికి నిబద్ధత ఎక్కడ నుంచి వస్తుంది? కోపం, విసుగు, వ్యథ, భయం, విరక్తి వంటి ఋణాత్మక భావాల నుంచి అది రూపొందేందుకు కుదరదు. ఋజువర్తనతో కూడిన భావనలే నిబద్ధతను రూపొందిస్తుంటాయి.

ఉదాహరణకు ఒక మనిషిని తీసుకుందాం. అతను రోజూ ప్రాతఃకాలాన్నే ఐదు గంటలకు నిద్ర లేచి, సిద్ధమై, రైలు ఎక్కి ఒక మహానగరానికి వస్తున్నాడు. తొమ్మిది గంటలకు అక్కడకు చేరుకుని, బస్సు పట్టుకుని, తను పని చేసేచోటుకు పదిగంటలకు చేరుకుంటాడు. సాయంత్రం ఏడుగంటలకు పనులను ముగించుకుని , రాత్రి పది గంటలకు ఇంటికి చేరుకుంటాడు. ప్రతిరోజూ ఇటువంటి పయనం, వారంలో ఆరురోజులు అంటూ సంవత్సరమంతా పని.

దీనిని ఆయన ఎటువంటి భావనతో చేస్తున్నాడనే విషయమే అతని పురోగతిని తీర్మానిస్తుంటుంది. 'నా తలవ్రాత నన్ను ఈవిధంగా తిప్పలు పెడుతోందే?'అనే విరక్తి భావనతో ఆయన పనిని చేయవచ్చు. 'ఇది తప్ప నా జీవితానికి వేరే దారే లేదు'అని భావిస్తూ, పని చేయవచ్చు. 'కుటుంబంకోసం ఈ పనిని చేయక తప్పదు. ఇది కూడ లేకపోతే రోడ్డున పడాల్సిందే'అనే భయం ఆయనతో పనిని చేయిస్తూ వుండవచ్చు. కుటుంబానికి తగినంత వసతిసౌకర్యాలు లేకపోవడం వలన కూడ ఈవిధంగా జరుగుతోంది. సరిగ్గా చదవకపోవడం వలన ఈ పరిస్థితి. మన ఊరులో తగిన అవకాశాలు లేకపోవడం వలన ఈ సమస్య అంటూ ఏవేవో కారణాలను ఊహించుకుంటూ అతను ప్రశాంతతను కోల్పోవచ్చు. వీటిలో ఏ ఒక్కటీ అతని పురోగతికి సాయపడటమనేది జరుగదు.

తను చేస్తుండే పనిపట్ల నిబద్ధత కలిగిన ఇంకొక వ్యక్తి, దీనినే వేరేవిధంగా చూస్తుంటాడు. గొణగుడు, విరక్తి వంటి భావనలు లేకుండా ప్రతిరోజూ కార్యాలయానికి బయలుదేరుతుంటాడు. ప్రయాణ సమయాన్ని కూడ ఉపయుక్తంగా మార్చేసుకుంటుంటాడు. 'వేరే దారిలేక ఈ పనిని చేస్తున్నాను'అనే భావనే అతని మనస్సులో తలెత్తదు. 'దీనిని చేయడమనేది నా జీవితానికి ఏవిధంగా ఉపయోగపడుతుంది. దీనిని ప్రతిభావంతంగా చేసి చక్కగా నేర్చుకోవడం వలన మనకు ఎటువంటి పురోగతి లభిస్తుంది?'అనే విధంగా అతని ఆలోచనలు కొనసాగుతుంటాయి.

ఆ పనిని అతను ప్రతిరోజూ ఒకేవిధంగా చేస్తూ వుండిపోకుండా, అందులో కాస్తంత విభిన్నతను చూపిస్తుంటాడు. ఆ పనిని మరింత సులభముగా, అత్యుత్తమముగా చేసేందుకు తగిన పద్ధతులను కనిపెడుతుంటాడు. అదే ఆయనను ఇతరుల నుంచి విభిన్నంగా చూపిస్తూ, అతన్ని పురోగతివైపుకు నడిపిస్తుంటుంది.

ఇనుమును వేరే ఏ వస్తువుతో ధ్వంసం చేసేందుకు కుదరదు. తుప్పు పట్టి, దానంతటకు అదే ధ్వంసమైతే తప్ప. మనుషుల యొక్క లక్షణాలు కూడ ఇలాగే ఉంటుంటాయి. మన ఆలోచనలు తారుమారుగా ఉంటున్నట్లయితే ఓటమి తప్పదు. మనం దృఢచిత్తంతో ఉన్నట్లయితే, ఏ ఒక్క విషయమూ మనలను ఏమీ చేయలేదన్నది నిజం. నిబద్ధతతో కృషి చేస్తూ విజయపథాన్ని చేరుకుందాము. •

# కథా సమయం



ఒక రోగి కిటికీలోనుంచి చూస్తూ మంచంపై ఆనుకుని పడుకునివున్నాడు. ఆ గదిలో అతని ప్రక్కనున్న మంచంపై పడుకునివున్న ఒక వ్యక్తి, భయంకరమైన వ్యాధి పీడితుడై, విరక్తితో కనీసం లేచి కూర్చునేందుకు కూడ శక్తి లేక పడుకునేవున్నాడు.

మొదటి రోగి అతనితో మాట్లాడటం మొదలుపెట్టాడు. నడువలేకపోతోన్న రెండవ రోగిని ఉత్సాహ పరిచేవిధంగా మాట్లాడసాగాడు. కిటికీలో నుంచి కనబడుతుండే ఉద్యానవనాన్ని, రహదారిపై దూసు కెళుతోన్న వాహనాలను, పాఠశాలలకు పరుగులు పెడుతోన్న విద్యార్థినీవిద్యార్థులను గురించి వివరి స్తుంటాడు. మంచానికి అతుక్కుపోయిన రోగికి, ఆ యా విషయాలను వింటున్నప్పుడు జీవించాలనే కోరిక బలపడింది. మెల్లగా రోగ సమస్యలనుంచి బయటపడి లేచి కూర్చోవడం మొదలుపెట్టాడు.

అదేసమయంలో కిటికీ ప్రక్కన ఉంటుండే మొదటిరోగి చనిపోయాడు. రెండవరోగి దుఃఖసముద్ర ములో మునిగిపోయాడు. ఒకరోజు ఆసుపత్రి సిబ్బందిని, తనను ఆ కిటకీ ప్రక్కనున్న మంచానికి మార్చేందుకు కుదురుతుందా అని అభ్యర్థించాడు. వారు ఆ మంచంపైన కూర్చోబెట్టారు. కిటికీలో నుంచి బయటకు చూసిన అతనికి ఓ పెద్ద ఏమరుపాటు. ''బయట ఉద్యానవనం లేదు, రహదారి లేదు. అతను వర్ణిస్తూ చెప్పిన ఏ ఒక్కటీ లేదు, ఒక గోడ మాత్రమే ఉన్నది. ఇన్నిరోజులపాటు ఆ మొదటి రోగి తనకు అబద్ధాలను చెబుతూ ఏమార్చాడు'' అంటూ ఒక పరిచారికకు చెప్పాడు ఆ రెండవ రోగి.

ఆ పరిచారిక నవ్వుతూ, ''అతను దేనినీ చూడలేదు. ఎందుకంటే అతనికి రెండు కళ్ళు లేవు''అని చెప్పింది. ఆమె మాటలను విని, అదిరిపడిన రెండవ రోగి, ''మరైతే, అతను ఎందుకు అబద్ధం చెప్పాడు?'' అని ప్రశ్నించాడు. అప్పుడు ఆ పరిచారిక ''మీకు జీవితం పట్ల అనురక్తి పెరగడానికి, జీవించాలనే ఆశను మీ మనస్సులో బలపరిచి, మీరు ఆరోగ్యవంతులుగా మారడానికి''అని వివరించింది.

తను గ్రుడ్డివాడైనప్పటికీ, ఇతరుల జీవితాలను తేజోమయంగా మార్చివేశాడు ఆ మొదటిరోగి!



పొరుగూరుకు వెళ్ళేందుకు అద్దె కారులో ఎక్కి కూర్చున్నాడు ఒకతను. పలు కారులవలె ఆ కారు మురికిగా లేదు. కారు లోపల అడుగుభాగాన్ని బాగా శుభ్రపరిచి కార్పెట్లను పరచడం జరిగింది. ఆ వాహనచోదకుడు స్వచ్ఛమైన తెలుపు దుస్తులను ధరించాడు. అతన్ని చిరునవ్వులతో స్వాగతించాడు. ''ఎక్కడికి వెళ్ళాలి? ఎన్ని గంటలకు తిరుగుప్రయాణం?''అంటూ ప్రశ్నలను సంధిస్తూ విసిగించలేదు. వ్యర్థ ప్రసంగాలు, గొణుగుళ్ళు లేవు. అడిగిన ప్రశ్నలకు మాత్రం సంక్షిప్తంగా, స్పష్టంగా జవాబులను చెబుతున్నాడు. విపరీతమైన వేగం, అనవసరంగా బ్రేకులు వేయడం, ఇతరులను తిట్టుకుంటూ వెళ్ళడమనే చేష్టలు లేవు.

అతడి ప్రవర్తనను చూసిన ప్రయాణీకుడు ఆశ్చర్యాన్ని పొందేడు. ''మీరెప్పుడూ ఇలాగే ఉంటారా?''అంటూ వాహనచోదకుడిని అడిగాడు. ''లేదు సార్, నేనూ ఇతర వాహనచోదకుల లాగానే ఉన్నాను. చేసే పనిని గొప్పగా భావించకుండా, ప్రయాణీకులను గౌరవించకుండా, ప్రతి విషయానికీ అరుస్తూ, లోపాలను చెబుతూ ఉంటుండేవాడిని''అని బదులిచ్చాడు ఆ వాహనచోదకుడు.

''మరి ఎలాగ మిమ్మల్ని మీరే మార్చేసుకున్నారు?''అంటూ ప్రయాణీకుడు ప్రశ్నించాడు.

''ఒకసారి నా కారులో వస్తోన్న ప్రయాణీకుడు ఒక హోటల్లో జరిగే సభలో ప్రసంగించేందుకు వెళ్ళాడు. నేను ఊరకనే కారులో కూర్చోకుండా, లోపలకు వెళ్ళి, ఓ ప్రక్కన నిలబడి ఆయన ఉపన్యాసాన్ని విన్నాను. ఆ క్షణం నుంచే నా జీవితంలో మార్పు ఏర్పడింది.

'బాతులు ఎల్లవేళలా అరుస్తూనేవుంటాయి. తమ జీవితాలను గురించి ఫిర్యాదులను చేస్తున్నట్లుగా ఉంటుంటాయి, ఆ కూతలు. అయితే డేగ శబ్దం చేయడాన్ని చాలామంది వినివుండరు. అన్నింటినీ దాటుకుని పైకి ఎగురుతూ తన లక్ష్యంపట్ల నిబద్ధతతో ఉంటుంది. మీరు బాతులాగ ఉండిపోవద్దు. డేగలాగ మారేందుకు ప్రయత్నించండి'అంటూ ఆ ఉపన్యాసకుడు విశదీకరించాడు.

ఆరోజు నుంచి ఏ విషయం గురించైనా ఫిర్యాదులు చేయడం, గొణగడం వంటి విషయాలను నిలిపివేశాను. డేగలాగ ఉన్నతస్థాయికి చేరుకోవాలనుకుంటున్నాను. నిబద్ధతతో కృషి చేస్తున్నాను. ప్రయాణీకులకు తగిన గౌరవమర్యాదలను అందిస్తూ, అణకువతో ప్రవర్తించేందుకు ప్రయత్నిస్తున్నాను. ఒక్కొక్కరోజు తీయనైన రోజుగా మారిపోతోంది. మానసిక ప్రశాంతత లభిస్తోంది. ఆదాయం పెరుగుతోంది. ఒకసారి నా వాహనంలో పయనించినవారు, మరల మరలా నన్నే పిలుస్తున్నారు''అని చెప్పాడు సదరు వాహనచోదకుడు.

అందరికీ సరిపోలుతుండే జీవనశైలి ఇది. మీరు బాతునా లేక డేగనా? నిర్ణయం మీదే.

ఒకతనికి ఐస్‌క్రీమ్ అంటే అపరిమితమైన ఇష్టం. నెల ఆఖరున డబ్బుల కొరతతో ఉన్నప్పటికీ, కాస్తంత డబ్బులను ఆదా చేసి, ఖరీదైన ఒక ఐస్‌క్రీమ్‌ను కొనుక్కుని తినేందుకు కూర్చున్నాడు. ఒక స్పూన్ ఐస్‌క్రీమ్‌ను తీసుకుని నోట్లో పెట్టుకున్న మరుక్షణమే అతనికి తలనొప్పిగా అనిపించింది.

వెంటనే అతను ఆలోచించడం మొదలుపెట్టాడు. 'నిన్న రాత్రి భోజనం చేసిన హోటల్లో ఏమంతగా శుభ్రత లేదు. అన్ని పాత్రలను తెరిచేవుంచారు. దేనిలోనైనా ఒక బల్లి లేక ఏదైనా పురుగు పడివుంటుందా? ఆ విషయాన్ని పరిశీలించకుండా తినేశానా? ఇది తలనొప్పితో ఆగిపోతుందా? లేకపోతే ఇంకా ఏదైనా సమస్య ఎదురవుతుందా? ఒకవేళ అనారోగ్యంతో మంచానికి అతుక్కుపోతామా? వెంటనే ఆసుపత్రికి వెళ్ళాలనుకుంటా. ఏం చేయాలి?'అంటూ రకరకాలుగా ఆలోచించడం మొదలు పెట్టాడు. అతని ఆలోచనలు కొనసాగుతూనేవున్నాయి.

ఇటువంటి ఆలోచనలు అతనికే మరీ దారుణంగా అనిపించడముతో, తన దృష్టిని వేరే దిశవైపుకు త్రిప్పేందుకు బయటి వైపుకు చూడసాగాడు. ఎదురుగానున్న బట్టలదుకాణం షోకేసులో అలంకరణతో పెట్టబడిన దుస్తులు అతడిని ఆకర్షించాయి. అతను దీర్ఘశ్వాసను పీల్చుకుని వదిలాడు. 'ఈ జన్మలో ఇలాంటి దుస్తులను నేను కొనుక్కుని ధరించగలనా? అందుకుంటున్న జీతం ఇంటిఖర్చులకే సరిపోవడం లేదు. నెలాఖరున అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఇదొక జీవితమా?! అసలు నా జీవితం ఎందుకు ఇంత దారుణంగా కొనసాగుతోంది?'

ఈవిధంగా అతని మనస్సులో రకరకాల ఆలోచనలు తలెత్తుతుండగా, చేతిలోనున్న ఐస్‌క్రీమ్ పూర్తిగా కరిగిపోయింది. ఎంతో ఆశగా కొనుక్కుని తినినప్పటికీ, దాని యొక్క రుచి అతనికి అవగతం కాలేదు.

మనిషి మనస్సు కూడ ఈవిధంగానే ఎప్పుడో జరిగిన సంఘటనలను, ఇకపై జరగాల్సిన వాటిని గురించిన కలలతో నిండిపోతుంటుంది. తత్ఫలితంగా ఆనందమయంగా గడపాల్సిన 'ఈ క్షణం'ను కోల్పోతుంటారు. నిత్యం జరిగిపోయిన విషయాలనే తలుచుకుంటుంటే, కోల్పోయినవాటిలో ఏ ఒక్కటీ మరలా తిరిగి లభించే అవకాశం లేదు కదా! అలాగే ఇకపై జరిగే విషయాలను గురించి ఆలోచిస్తూ, సందిగ్ధతలో మునిగిపోవడం కూడ తగదు. ఈ క్షణమే మీకు పూర్తిగా సొంతమైనది. ఆ క్షణాన్ని నిబద్ధతతో ఖర్చు చేయండి. విజయాన్ని అందుకోండి.



# కార్యనిర్వహణలో చూపించండి నిబద్ధత!

'ఆలోచనలను మంచి పనులుగా మార్చగలిగే కార్యనిర్వహణే విజయంవలె అభివృద్ధి చెందుతుంది' అంటూ వాల్టేర్ వాక్కు. జీవితంలో ఒక్కొక్క స్థాయిలో అత్యుత్తమ ఆలోచనలను పెంపొందించుకోవడం విజయానికి తగిన మార్గం. ఒక్కొక్కరికీ ఒక్కొక్క ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుంటుంది. దానిని గుర్తించి, జీవితములో అవిరళకృషిని చేస్తుండేవారు సాధనలు చేస్తుంటారు. వారిని ఈ ప్రపంచం కీర్తిస్తుంటుంది; ముందస్తు ఉదాహరణగా చూపిస్తుంది.

వారు ఆ యా విజయాలను సాధారణంగా పొందడం లేదు. అందుకోసం కఠోరశ్రమ, సమయం, శిక్షణ, ప్రయత్నం అంటూ చేస్తూ ఆ యా విజయపథాలను చేరుకుంటున్నారు. ఆ పనిని నిబద్ధతతో చేస్తుంటారు. అది సగటు మానవులకంటే వారు అధికమైన సంతోషానందాలతో, ఉత్సాహంగా జీవించేందుకు కుదురుతుంటుంది. నిబద్ధతతో కృషి చేస్తుండేవారి జీవితాలలో ఈ క్రింద సూచించిన విభిన్నతలు ఖచ్చితంగా ఉంటుంటాయి :

- నిబద్ధతతో కృషి చేస్తుండేవారు, రాత్రిపూట చక్కగా నిద్రపోతుంటారు. చేస్తుండే పనులలో ఎప్పుడూ తృప్తి చెందుతుంటారు. కనుక, వారికి మంచి నిద్ర సాధ్యమవుతుంటుంది. అందువల్లనే వారు ప్రాతఃకాలాన్నే నిద్ర లేస్తుంటారు. తత్ఫలితంగా ఒక్కొక్కరోజు మిగతా వారికంటే అధికమైన సమయం వారికి లభిస్తుంటుంది. నిద్ర లేచిన క్షణం నుంచే ఆరోజు చేయాల్సిన పనులను గురించి ఆలోచించడాన్ని మొదలుపెడుతుంటారు. తాము చేస్తుండే పనులు వారికి తృప్తిని కలిగించకపోయినప్పటికీ, వాటి ద్వారా లభించే భవిష్యత్తుకు చెందిన మంచి విషయాలు వారి చేత ఉత్సాహవంతంగా కార్యనిర్వహణ చేయిస్తుంటాయి.


- వారి యొక్క మనస్సు నిత్యం పనులకు సంబంధించిన ఆలోచనలతోనే నిండిపోతుంటుంది. ఎవరితో, ఏ విషయాన్ని గురించి మాట్లాడినప్పటికీ, కొన్ని నిముషాలలో తమ పనులను గురించి మాట్లాడటాన్ని మొదలుపెడుతుంటారు. కుటుంబసభ్యులు, స్నేహితులు లేక బంధువులతో కలసిపోయి వేరే కాలక్షేపాలలో మునిగిపోతున్నప్పటికీ, అప్పుడు కూడ పనిని గురించే ఆలోచిస్తుంటారు. పలువురికి కాలక్షేపాలతో సంతోషం లభిస్తుండగా, వీరికి మాత్రం పని చేయడం ద్వారా అంత కంటే అమితమైన ఆనందోత్సాహాలు లభిస్తుంటాయి.

- కొంతమందికి పాత స్నేహితులను మరలా చూసినప్పుడు ఆశ్చర్యం కలుగుతుంటుంది. కొంతమందికి ఎదురుచూడని బహుమతులు ఆశ్చర్యాన్ని అందిస్తుంటాయి. కొంతమందికి పయనం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటుంది. ఈవిధంగా ఒక్కొక్కరూ ఆశ్చర్యపడుతుండే విషయాలు విభిన్నంగా ఉంటుంటాయి. అయితే నిబద్ధతతో ఉంటుండేవారికి వారి యొక్క పనే అమితమైన ఆశ్చర్యం కలిగించేదిగా ఉంటుంటుంది. ఆ పని ద్వారా లభిస్తుండే పురోగతి, తద్వారా జీవితంలో ఏర్పడుతుండే మార్పులు, తత్ఫలితంగా లభిస్తుండే పురోగతి మొదలైనవి వారిని ఆశ్చర్యపరుస్తుంటాయి.

- తమ జీవితాన్ని అర్థవంతమైనదిగా చేస్తుండేది, తాము చేస్తుండే పనేనని వారు భావిస్తుంటారు. ఆ పనిలో అందుకునే పురోగతిని అనుసరించే, తాము సరైన మార్గంలో వెళుతున్నట్లుగా వారు భావిస్తుంటారు. తాము చేస్తోన్న పనుల ద్వారా లభించే విజయాలే వారికి మానసిక తృప్తిని కలిగిస్తుంటాయి. భవిష్యత్తును గురించిన నమ్మకాన్ని బలపరుస్తుంటుంది.

- ఒక్కొక్కరూ తాము అమితంగా ఇష్టపడుతుండే ఒక విషయాన్ని గురించే జీవితంలో ఎక్కువ రిస్క్ తీసుకుంటుంటారు. కార్యనిర్వహణతో, నిబద్ధతతో ఉంటుండేవారు, తమ పని లేక పరిశ్రమల ఎక్కువ రిస్క్‌ను తీసుకుంటుంటారు. తమ పనికోసం మిగతా విషయాలన్నింటినీ త్యాగం చేసేందుకు వారు సిద్ధంగా ఉంటుంటారు. దీనితో పోల్చుతున్నప్పుడు మిగతా విషయాలన్నీ ఏమంత ముఖ్యమైన విషయాలుగా వారు భావించరు.

- ఒక మార్గంలో రెండువిధాలైన విషయాలు వేచివుంటుంటాయి. ఒకటి, చేసి ముగించాల్సిన విలువైన పనులు. వాటిని చేసినట్లయితే మనకు పురోగతి లభిస్తుంటుంది. రెండు, వదిలేయాల్సిన విలువ లేని పనులు. వీటిని చేయడం వలన ఆ సమయములో మనకు సంతోషముగా అనిపించ వచ్చు. కానీ, మనం విలువైన సమయాన్ని వృథా చేస్తుంటాము. నిబద్ధతతో ఉంటుండేవారు, నిత్యం విలువైన






పనులనే వెదుక్కుంటూ వెళుతుంటారు. జీవితంలో మిగతావన్నీ వారికి ఏమంత ముఖ్యమైన విషయాలుగా అనిపించవు. అటువంటి వ్యర్థమైన పనుల నుంచి తగిన జాగ్రత్తలతో తప్పుకుంటుంటారు.

● 'కార్యాలయానికి సంబంధించిన పనులను, ఆ పనితోపాటు ఉంటుండే ఆందోళనలను ఇంటికి మోసుకుని రాకూడదు'అంటూ పలువురు నీతిబోధ చేస్తుంటారు. కానీ, తాము చేస్తోన్న పనులపట్ల నిబద్ధత, అంకితభావాన్ని కలిగివుంటుండేవారికి, ఇంటికి చేరుకున్నప్పటికీ ఊరకనే ఉండిపోవడానికి మనసొప్పదు. వారు ఇంటికి చేరుకున్నప్పటికీ పనులను కొనసాగిస్తుంటారు. ఆ పనే వారికి సమస్తంగా ఉంటుంటుంది. కారణం, వారికి సంబంధించినంతవరకు, అది పని కాదు, జీవితం.

● కొంతమందికి ఇతరులను కలుసుకుంటున్నప్పుడు, మాట్లాడేందుకు వేయిన్నొక్క విషయాలు ఉంటుంటాయి. చలనచిత్రాలను, రాజకీయాలను ప్రస్తావిస్తూ ఆసక్తిగా మాట్లాడుతుంటారు. ఉక్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు సులభమైన మార్గాన్ని కనిపెడుతుంటారు. అయితే పనిపట్ల నిబద్ధత కలిగిన వ్యక్తులు ఈవిధంగా మాట్లాడటాన్ని ఇష్టపడరు. వారు దినపత్రికలను చదివినప్పటికీ, అందులో తమ రంగానికి చెందిన విషయాలు ఏమైనా ఉన్నాయా అని వెదుకుతుంటారు. వారి యొక్క దృష్టి, సంభాషణ ఎప్పుడూ వారి యొక్క పనికి సంబంధించినదిగానే ఉంటుంటుంది.

● పలువురికి పనిలో కూడ ఒక విధమైన మానసిక అడ్డంకి ఉంటుంటుంది. 'ఇదే నా హద్దు. దీనిని దాటుకుని నేను ఏమీ చేయలేను'అంటూ గట్టిగా నమ్ముతుంటారు. క్రీడాకారులలో పలువురు సాధనలు చేయలేకపోతుండటానికి వెనుక ఇటువంటి మానసిక అడ్డంకే ఒక కారణం. 'నేను 100 పరుగులను చేయలేను. ఆలోపు అవుటైపోతుంటాను'అంటూ భయపడుతుండే ఒక క్రికెట్ వీరుడు ఖచ్చితంగా అవుటైపోతుంటాడు. 'నేను ఇంత దూరానికంటే ఎక్కువగా ఈటెను విసిరేయలేను'అని భావిస్తుండే ఒక క్రీడాకారుడు ఎలాంటి సాధనను చేయలేడు. 'మధ్యలోనున్న లక్ష్యానికి గురిపెట్టి కాల్చడం కాస్తంత సందేహమే'అంటూ భావిస్తూ, తుపాకీని కాల్చే క్రీడాకారుడు ఎట్టి పరిస్థితులలో విజయాన్ని పొందలేడు. కానీ, నిబద్ధతతో ఉంటుండేవారికి ఇటువంటి మానసిక అడ్డంకులు ఎదురుపడవు. వారు ఎటువంటి హద్దులనైనా దాటుకుని సాధనలను చేస్తుంటారు.

● నిబద్ధతతో ఉంటుండే మనుషులు ఎప్పుడూ భవిష్యత్తును గురించి ఆశావహంగానే ఆలోచిస్తుంటారు. ప్రస్తుతం ఎటువంటి పరిస్థితుల మధ్య ఉన్నప్పటికీ, 'ఆ తరువాత...'అనే ఎదురుచూపు వారి మనస్సుల నిండుగా ఉంటుంటుంది. వాటిని అందుకునేందుకు తగిన పథకాలు, వారి మనస్సులలో స్పష్టంగా ఉంటుంటాయి. కాబట్టి క్లిష్టపరిస్థితులలో వారు చిక్కుకోవడం జరుగదు. ●



## జెఫ్ బెజోస్

కొత్తగా ఈ-కామర్స్ అనే రంగంలోకి అడుగుపెట్టి, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నోన్నో ఇళ్ళకు చేరుతోన్న అమెజాన్ సంస్థను జెఫ్ బెజోస్ స్థాపించాడు. నిబద్ధతతో కార్యనిర్వహణ చేస్తూ విజయాన్ని అందుకునేందుకు ఆయన 10 రహస్యాలను చెబుతున్నాడు.

1. ఎటువంటి పరిస్థితులలోనైనా సందిగ్ధత లేకుండా ధైర్యంగా నిర్ణయాలను తీసుకోవాలి.
2. జయించాలనే తపన మీ మనస్సులో ఉండాలి. అందుకు తగిన వేగంతో, అమితాసక్తితో ఆ యా పనులను చేయాలి.
3. ఏ రంగంలో ఉన్నప్పటికీ, ఆ రంగంలో మీ చుట్టూవున్నవారి నుంచి తగిన గౌరవమర్యాదలను పొందేందుకు ప్రయత్నించండి.
4. నీరసం, సందిగ్ధత విజేతల యొక్క గుర్తింపు కాదు. ఎప్పుడూ పనులను చక్కబెడుతూవుండాలి.
5. ఎక్కువసేపు పనిలో మునిగిపోతూ, ఎట్టి పరిస్థితులలో జీవితంలో సహజంగా లభిస్తుండే సంతోషాలను కోల్పోవద్దు. ఆ తదనంతరం, పనిని చక్కబెట్టేందుకు తగిన ఉత్సాహమే లభించకుండా పోతుంటుంది. అందుకు తగిన సమయం లభించదు.
6. మనస్సులో కొన్ని ఐడియాలను పెట్టుకుని స్తబ్దంగా ఉండిపోతున్నట్లయితే, ఏ ఒక్క దిశవైపుకు వెళ్ళేందుకు కుదరదు. మీ యొక్క ఐడియాలను కార్యరూపంలోకి మార్చేయండి.
7. మీరు ఉంటున్న రంగంలో ఎవరినైనా రోల్‌మోడల్‌గా పెట్టుకోండి. వారిలాగ సాధించాలనే ఉత్సుకత మొదలవుతుంటుంది.
8. మీరు బాగా ఇష్టపడుతుండే ఒక విషయాన్ని మీ యొక్క ఉద్యోగం లేక పరిశ్రమగా మార్చేసుకోండి. మనస్సులో లేనిపోని గందరగోళాలు అనేవి ఉండవు.
9. ఏ పనినైనా ఏ ఒక్కరూ విడిగా చేసేందుకు కుదరదు. మీతోటి బృందంతో కలసిపోయేందుకు ప్రయత్నించండి.
10. మీరు రూపొందించే ఏ పథకమైనాసరే, దీర్ఘకాలానికి సంబంధించే విధంగా ఉండాలి.

## జాక్ మా

చైనాకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జాక్ మా. ఏ పనినైనా నిబద్ధతతో చేస్తూ, విజయాన్ని అందుకునేందుకు ఆయన 10 మంత్రాలను చెబుతున్నాడు :

1. అన్ని తప్పులను మీరే చేసి నేర్చుకోవాలి. ఇతరుల తప్పుల నుంచి కూడ తగిన పాఠాలను నేర్చుకునేందుకు ప్రయత్నించండి.
2. ఏ పనిని చేసినప్పటికీ, సంఖ్యల కంటే నాణ్యతపై దృష్టిని కేంద్రీకరించండి. అది అలవాటు అయినట్లయితే, మీరు అనుకున్న సంఖ్యలో నాణ్యతతో చేసేందుకు కుదురుతుంది.
3. దేనినైనా, ఎప్పుడైనా ఎటువంటి సందిగ్ధత లేకుండా చేసేందుకు ఎప్పుడూ మీరే మొట్టమొదటి వ్యక్తిగా గుర్తించబడుతూ ఉండాలి.
4. భవిష్యత్తు కోసం ఇప్పుడే పథక రచన చేయండి. వేగంగా మారుతోన్న ఈ ప్రపంచంలో ఏదైనప్పటికీ పనికిరానిదిగా మారిపోవచ్చు.
5. పోటీదారులను గౌరవించడాన్ని అలవాటు చేసుకోండి. వారిని జయించేందుకైన మార్గాలు స్పష్టంగా కనిపిస్తుంటాయి.
6. ఎటువంటి సవాలునైనా మీకోసమైన కొత్త అవకాశంలాగ భావించి చూడండి.
7. ఎవరూ నమ్మని పరిస్థితులలో, మిమ్మల్ని మీరు ఖచ్చితంగా నమ్మండి.
8. నిత్యం మీ చుట్టూ గౌరవనీయులైన వ్యక్తులు, విలువైన వస్తువులు, ఉన్నతమైన భావనలు ఉండేవిధంగా చూసుకోండి.
9. ఆరోగ్యం ప్రధానం. ఎన్నెన్ని పనులు ఉన్నప్పటికీ, ఆరోగ్యాన్ని అలక్ష్యం చేయరాదు.
10. పనికిమధ్యలో కాసేపు విశ్రాంతిని తీసుకోవాలి. ఈ విషయమై కాలక్షేపం, స్నేహితులు ముఖ్యాతిముఖ్యం.






## ఎలాన్ మస్క్

''నిబద్ధత, అంకితభావంతో కృషి చేసినట్లయితే, మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ విజయశిఖరాన్ని చేరుకోవచ్చు'' అంటూ ఎలాన్ మస్క్ చెబుతున్నాడు. అందుకోసం ఆయన చెబుతోన్న పది ఫార్ములాలు :

1. అపజయాలు ఎదురైనప్పుడు ఎట్టి పరిస్థితులలో వేదనలో మునిగిపోవద్దు. కొత్త కొత్త ప్రయత్నాలను చేస్తుండేవారే అపజయాలను ఎదుర్కొంటుంటారు. అయితే, ఎటువంటి ప్రయత్నం చేయనివారికి అపజయాలు ఎదురుపడటం లేదు.
2. ఇప్పుడు చేస్తోన్న ఒక పనిని ఇంతకంటే అత్యుత్తమంగా చేయవచ్చనే విధంగా భావించండి.
3. పెద్ద పెద్ద కలలను కంటుండేవారే, పెద్ద పెద్ద పనులను చేస్తుంటారు.
4. 'నేనింత మాత్రమే చేయగలను'అనుకుంటూ మిమ్మల్ని మీరు తక్కువగా అంచనా వేయవద్దు. మీరు అనుకున్నదానికంటే, అధికంగా మీరు నేర్చుకునేందుకు, కార్యనిర్వహణ చేసేందుకు కుదురుతుంది.
5. నిరంతర ప్రయత్నంతో, అవిరళ కృషితో విజయాన్ని సాధించవచ్చు.
6. కొత్త ప్రదేశాలు, కొత్త పరిస్థితులను తలుచుకుంటూ భయపడవద్దు. అక్కడే కొత్త కొత్త అవకాశాలు లభిస్తుంటాయి.
7. మీకు ఏ విషయంపట్ల ఆసక్తి, ప్రతిభ ఉన్నదో, దానిని చేసేందుకు ప్రయత్నించండి.
8. ఎవరిపైనా ఎక్కువకాలంపాటు కోపావేశాలను కలిగివుండవద్దు. పగ తీర్చుకోవాలనే భావన మీ సమయాన్ని వృథా చేస్తుంటుంది.
9. సాధారణ వ్యక్తులే అసాధారణమైన పనులను చేయగల శక్తిని కలిగివుంటుంటారు. మిమ్మల్ని మీరు, ఇతరులను తక్కువగా అంచనా వేయవద్దు.
10. ఏ ఒక్కరూ మిమ్మల్ని ఉత్సాహపరుచకపోయినట్లయితే, మిమ్మల్ని మీరే ఉత్సాహపరుచుకోండి.

## స్టీవ్ జాబ్స్

ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ దేనిలోనైనా నిబద్ధతతో కృషి చేసి విజయాన్ని అందుకునేందుకు స్టీవ్ జాబ్స్ చెప్పిన 10 నిబంధనలు :



1. అందరిలాగ సగటు జీవితాన్ని జీవించడంలో తృప్తి చెందవద్దు.
2. ఏ రంగంలో ఉన్నప్పటికీ, దాని యొక్క స్థాయిని దాటి ఆలోచించండి.
3. ఇతరులను అనుసరిస్తూ కృషి చేయకుండా, మీకంటూ ఓ ప్రత్యేకతను కలిగి ఉండేందుకు ప్రయత్నించండి.
4. మీకు ఏదైనా సాయం అవసరమైనప్పుడు, తగిన వ్యక్తులను మొహమాటం లేకుండా సాయాన్ని అడగండి.
5. డబ్బుకోసం దేనినైనా చేయవద్దు. ఏ పనినైనా ఇష్టపడి చేస్తున్నప్పుడు, దానికి ప్రతిఫలంగా ఎంతోకొంత డబ్బు లభిస్తుంటుంది.
6. మీరు చేస్తోన్న పనిని తలుచుకుంటూ గౌరవప్రదంగా భావించండి.
7. మీరు ఒక వస్తువును ఉత్పత్తి చేస్తున్నారంటే, అది నాణ్యవంతమైనదిగా ఉండాలి. పని చేస్తున్నారంటే, దాని యొక్క ఫలితం అత్యుత్తమంగా ఉండాలి.
8. వాడకందారులను మరియు మీ దగ్గర పనులను చేయించుకుంటుండేవారికి తగిన గౌరవమర్యాదలనిస్తూ, కీర్తించండి.
9. మీరు తయారు చేస్తుండేవి అత్యున్నతంగా ఉన్నట్లయితే, దాని విలువే మిమ్మల్ని ఉన్నతశిఖరాలకు చేరవేస్తుంటుంది.
10. నేర్చుకోవాలనే తపనతో ఉండండి. అన్నీ వాటంతటకు అవే మీ దగ్గరకు వచ్చేస్తుంటాయి.

# నిబద్ధతే విజయం యొక్క అసలు రహస్యం!

'మీరు నిబద్ధత చూపించని ఏ ఒక్క విషయంలోనూ విజయాన్ని అందుకునేందుకు కుదరదు. పరిపూర్ణమైన నిబద్ధతతో చేస్తుండే విషయాలలో మీకు అపజయమే ఎదురుపడదు.' ఈ వాక్యాలను మన అభిమానపాత్రులైన మాజీ రాష్ట్రపతి కీ।।శే।। అబ్దుల్ కలామ్ చెప్పారు.

ఆ నిబద్ధత ఏ స్థాయిలో ఉండాలి? ఇదుగో ఒక కథ. ఒక దేశానికి చెందిన మహారాజు, తమ రాజభవనంలో అత్యుత్తమమైన కోడిపుంజు చిత్రాన్ని అమర్చాలని కోరుకున్నాడు. వెంటనే, 'ఈ ప్రపంచంలో ఎవరి దగ్గర లేని స్థాయికి అత్యుత్తమమైన కోడిపుంజు చిత్రాన్ని చిత్రించి, అందించేవారికి ఒక గొప్ప బహుమతి అందించబడుతుంది'అంటూ ప్రకటనను విడుదల చేయించాడు. ఆ దేశంలోని ఎంతోమంది చిత్రకారులు, తాము చిత్రించిన చిత్రపటాలతో రాజభవనానికి వచ్చారు. ఏ ఒక్క చిత్రం కూడ ఆ మహారాజుకు తృప్తిని కలిగించలేదు.



'ఇతర దేశాలకు చెందిన చిత్రకారులు కూడ కోడిపుంజు చిత్రాన్ని చిత్రీకరించి అందించవచ్చు'అంటూ సమాచారాన్ని పంపించడం జరిగింది. పలుదేశాల నుంచి వచ్చిన చిత్రపటాలను మహారాజుగారు చూసేందుకు తగిన ఏర్పాట్లు చేయబడ్డాయి. కొన్ని వందల చిత్రాలను చూసిన మహారాజు సందిగ్ధతకు లోనయ్యాడు. తన బాల్యప్రాయములో చిత్రకళను నేర్పించిన అధ్యాపక చిత్రకారుని న్యాయనిర్ణేతగా నియమించి, అత్యుత్తమ చిత్రాన్ని ఎంపిక చేయమని ఆనతిచ్చాడు.

అన్ని చిత్రపటాలను పరిశీలించిన సదరు వయోధిక అధ్యాపక చిత్రకారుడు, ''వీటిలో ఏ ఒక్కటీ కూడ ఎంపిక చేసేవిధంగా లేదు''అంటూ పెదవి విరిచాడు. ఆ చిత్రపటాలతో విదేశాల నుంచి వచ్చిన చిత్రకారులు కోపంతో రగిలిపోయారు. ''దేనిని ఆధారంగా చేసుకుని ఆవిధంగా చెబుతున్నారు?''అంటూ ప్రశ్నించారు.

సదరు అధ్యాపక చిత్రకారుడు ప్రశాంత వదనంతో, ''ఈ చిత్రపటాలన్నింటినీ ఒక గదిలో పెట్టి, కోడిపుంజులను ఆ గదిలోకి వదులుదాం. సాధారణంగా కోడిపుంజులు వేరొక కోడిపుంజును చూసిన వెంటనే తగదా పడుతుంటాయి. ఆవిధంగా ఏదైనా ఒక చిత్రపటాన్ని చూసి కోడిపుంజులు తగాదాలు పడినట్లయితే, ఆ చిత్రపటాన్ని అత్యుత్తమ చిత్రముగా ప్రకటించుదాం''అంటూ వివరించాడు.

మహారాజు కూడ అందుకు అంగీకరించాడు. ఆ చిత్రాలన్నీ ఒక విశాలమైన హాల్లో అమర్చబడ్డాయి. ఆ హాల్లోకి చాలా కోడిపుంజులను తీసుకొచ్చి వదలమంటూ మహారాజు ఆనతిచ్చాడు. ఆవిధంగా ఆ హాల్లోకి వదలిపెట్టబడిన కోడిపుంజులలో ఏ ఒక్క కోడిపుంజు కూడ ఏ ఒక్క చిత్రాన్ని చూసి తగాదా పడకుండా, బయటకు వెళ్ళిపోయాయి.

అప్పుడు విదేశీ చిత్రకారులలో పలువురు, ''ఈవిధంగా మా చిత్రాలను నిరాకరించారు కదా? మీరు చెప్పినట్లుగా, కోడిపుంజులు తగాదాలు పడే చిత్రపటాన్ని మీరే ఎందుకు చిత్రీకరించకూడదు?''అంటూ సదరు అధ్యాపక చిత్రకారునికి సవాలును విసిరారు. ఇది తన దేశానికి విసిరిన సవాలుగా ఆ మహారాజు కూడ భావించాడు. వెంటనే మహారాజు, ఆ అధ్యాపక చిత్రకారునితో, అటువంటి చిత్రపటాన్ని చిత్రించవలసినదిగా ఆనతిచ్చాడు.

''సరే, నేను తప్పకుండా చిత్రిస్తాను. అయితే నాకు ఆరునెలల సమయం కావాలి''అంటూ సదరు అధ్యాపక చిత్రకారుడు అభ్యర్థించాడు. ఆ మహారాజు వెంటనే, ''ఆరు నెలల పిదప పోటీ జరుపబడుతుంది''అని ఆనతిచ్చాడు.



ఆరునెలలు గడిచిన పిదప, అదే హాల్లో చిత్రకారులు అందరూ సమావేశమయ్యారు. అధ్యాపక చిత్రకారుడు కూడ వచ్చాడు. అయితే ఆయన ఎటువంటి చిత్రపటాన్ని తీసుకుని రాలేదు. మహారాజు ఆయన వైపు సందిగ్ధతతో చూస్తుండగా, ''మహారాజా, ఇప్పుడే, ఇక్కడే కొన్ని నిముషాలలో చిత్రాన్ని చిత్రిస్తాను''అంటూ చెప్పాడు సదరు అధ్యాపక చిత్రకారుడు. వెంటనే రంగులను, బ్రష్‌లను తీసుకుని, గబగబ చిత్రాన్ని చిత్రీకరించాడు. ఆ చిత్రం మిగతా చిత్రాల ప్రక్కన పెట్టబడింది. మరలా ఆ హాల్లోకి కోడిపుంజులు వదలిపెట్టబడ్డాయి. ఆయన చిత్రించిన చిత్రంలోని కోడిపుంజు చిత్రాన్ని చూసిన కోడిపుంజులు, నిజమైన కోడిపుంజుగా భావిస్తూ పోట్లాడసాగాయి.

అన్ని దేశాలకు చెందిన చిత్రకారులకు అది సాధ్యమని తెలియడముతో అధ్యాపక చిత్రకారుని క్షమించమని అభ్యర్థించారు. మహారాజుకు అమితానందం. ఆయన అధ్యాపక చిత్రకారుడిని, ''మీరు ఇటువంటి చిత్రాన్ని ఎలాగ చిత్రించగలిగారు? అందుకోసం ఆరు నెలల సమయం ఎందుకు కావలసి వచ్చింది? అంత సమయాన్ని అడిగి, అప్పుడు ఏమీ చిత్రించకుండా, ప్రస్తుతం కొన్ని నిముషాలలో చిత్రీకరించారు. దీనిని ఆరునెలలకు ముందుగానే చిత్రీకరించి వుండొచ్చు కదా?''అని ప్రశ్నించాడు.

''మహారాజా! గత ఆరునెలలుగా నేను కోడిపుంజులతో కలసి జీవించాను. అవి ఏవిధంగా ప్రవర్తిస్తుంటాయో, నేను కూడ ఆవిధంగానే ప్రవర్తించేవాడిని. వాటితోపాటు నిద్రపోయాను. వాటితోపాటు అన్నిచోట్ల తిరిగాను. ఇంచుమించు నేను కూడ ఒక పందెం కోడిపుంజులాగ మారిపోయాను. ఆవిధంగా కోడిపుంజులతో కలగలసిపోయి, కోడిపుంజులాగ జీవించడాన్ని మొదలుపెట్టిన తదనంతరమే ఆ పందెపు కోడిని చిత్రీకరించేందుకు కుదిరింది''అంటూ వివరించాడు సదరు అధ్యాపక చిత్రకారుడు.

విజయం యొక్క అసలు రహస్యం, ఈవిధంగా కలగలసిపోయి నిబద్ధతతో కృషి చేయడమే. ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం మరియు చదువు అంటూ ఏదైనప్పటికీ, ఆ కార్యనిర్వహణను నిబద్ధతతో చేయడమే ముఖ్యం. ఈ నిబద్ధతే విజయానికి వెనుకనున్న రహస్యం.


మీరు ఆధ్యాత్మిక చింతనాపరులు అయినట్లయితే, దీనిని ఒక ప్రార్థనగా భావించవచ్చు. ప్రార్థన చేస్తున్నప్పుడు పలువురు దేవునితో కలసిపోతుంటారు. కేవలం పెదాలు ఏవేవో పదాలను ఉచ్చరిస్తుండగా, కళ్ళు దైవ విగ్రహాన్ని చూస్తూవుండగా, మనస్సు ఎక్కడెక్కడో చక్కర్లు కొడుతూ వున్నట్లయితే, అది ప్రార్థన కాదు. అన్నివిషయాలతో పాటు మనస్సు కూడ దేవునితో కలగలసిపోతుండాలి. పరిశ్రమ అయినప్పటికీ, వ్యాపారం అయినప్పటికీ, ఇంటిపనులు అయినప్పటికీ, కార్యాలయ పనులు అయినప్పటికీ, చదువు అయినప్పటికీ, క్రీడాపోటీలు అయినప్పటికీ, స్వీకరించిన పనిని అంకితభావంతో, మరియు నిబద్ధతతో చేసినట్లయితే, విజయం తథ్యం.

ఒక పనిలో పరిపూర్ణ నిబద్ధతను చూపిస్తున్నప్పుడు, దానికి చెందిన సూక్ష్మమైన విషయాలను కూడ నేర్చుకోవడం జరుగుతుంటుంది. ఆ పనిని చేసేందుకు తగిన ఆత్మవిశ్వాసం మీలో బలపడుతుంటుంది. ఆ విశ్వాసం మిమ్మల్ని నిరంతర కృషి చేసేవిధంగా ప్రోత్సహిస్తుంటుంది. ఇవి రెండూ కలగలసిపోయినప్పుడు, మీ యొక్క విజయపథాన్ని ఏ ఒక్క విషయమూ అడ్డుకోలేదు. ●

# నిబద్ధత ఏర్పరుస్తుండే ఆశ!

మనకంటూ సొంతంగా ఒక ఇంటిని నిర్మించుకుని, అందులో జీవితాన్ని కొనసాగించాలనే ఆశ, జీవితపర్యంతం ఒక కలలాగా ఉండి పోవచ్చు. ఆ ఇంట్లో ఏ యే ఏర్పాట్లను చేయించాలనే విషయాన్ని గురించి పథక రచన చేసి వుంటారు. మిగతా విషయాలన్నింటినీ మరచి పోయి, ఈ ఇంటిని గురించే ఆలోచిస్తూ ఉండిపోతుంటారు. చివరగా, ఒకరోజు మీ కల నిజమై, ఇంటిని నిర్మించుకుని, అందులో జీవించ డాన్ని మొదలుపెట్టిన సమయంలో సంతోషానందాలతోపాటు మానసిక తృప్తి కూడ లభిస్తుంటుంది కదా! నిబద్ధతతో ఏ పనిని చేసినప్పటికీ, అందులో ఈ భావన లభిస్తుంటుంది.

కొత్త ఇంటికి చేరుకోగానే మీకు లభించే తృప్తి, మీ దగ్గరనుంచి త్వరితంగా మాయమైపోవచ్చు. ఎందుకంటే, ఆ తదనంతరం అంతకంటే ఒక పెద్ద ఆశ తలెత్తవచ్చు. ఆ తదనంతరం ఈవిధంగా వేర్వేరు లక్ష్యాలకోసం నిబద్ధతతో కృషి చేస్తుండే మనుషులకే అభివృద్ధి సాధ్యమవుతుంటుంది.



## నిబద్ధత - సోమరితనం!

ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఐన్‌స్టీన్‌కు ఒక ప్రశ్న సంధించబడింది. ''మీరు కనిపెట్టిన మహత్తరమైన నిజం, సాపేక్షత సిద్ధాంతం. దీనిని మీరు కనిపెట్టకపోయి నట్లయితే, ఈ ప్రపంచం ఏవిధంగా ఉండేది?''అని అడిగారు. అందుకు ఐన్‌స్టీన్ నవ్వుతూ, ''పెద్దగా ఎటువంటి బాధింపు ఉండేది కాదు. ఆ తరువాత కొన్నివారాల లోపు వేరొకరు ఆ సిద్ధాంతాన్ని ఈ ప్రపంచానికి అందించేవారు. కాబట్టి ఈ సిద్ధాంతం తప్పకుండా మీకు అందడమనేది జరిగేది''అని బదులిచ్చాడు.

అది నిజం. కారణం, ఆకాలంలో పలువురు శాస్త్రవేత్తలు, పలు దేశాలలో దానిని గురించే పరిశోధనలు చేయసాగారు. ఆ యా పరిశోధనలు వేర్వేరు దశలలో ఉన్నాయి. ఎవరు ముందుగా ప్రకటించబోతున్నారనే విషయమై వైజ్ఞానికరంగం ఎదురుచూడసాగింది. జర్మనీ దేశానికి చెందిన ఒక శాస్త్రవేత్త ఈ విషయమై పలు పరిశోధనలు చేశాడు. ఇంచుమించు ముగింపు దశకు వరకు పరిశోధనలు చేయడం జరిగింది. అయితే దానిని ముగించి, పరిశోధన వ్యాసంలాగ వ్రాయడంలో ఆలస్యం చేశాడు. ఆ శాస్త్రవేత్త కాస్తంత సోమరితనంతో ఉన్నందువలన, కీర్తి ప్రతిష్టలన్నీ ఐన్‌స్టీన్‌కు దక్కాయి. ఆ శాస్త్రవేత్త పరిశోధనను మనస్సులో పెట్టుకునే ఐన్‌స్టీన్ ''ఆ తరువాత కొన్నివారాలలోపు ...''అని బదులివ్వడం జరిగిందని పలువురు భావిస్తున్నారు.

పలువురు ఈవిధంగానే కీర్తిప్రతిష్టలను, ధనాన్ని, సోమరితనం వలనే కోల్పో తున్నారు. 'తరువాత చూసుకుందాం...'అంటూ వాయిదాలు వేస్తుండేవారిని, ఈ ప్రపంచమే దూరంగా నెట్టివేస్తుంటుంది. మీరు నిబద్ధత చూపించే ఒక పనిలో సోమరితనం ఉండకూడదు.









# విసుగును తరిమివేసే నిబద్ధత!

ఉదయాన్నే ప్రయాణరద్దీలో నలిగిపోతూ పయనించి, అదే పనిని ప్రతి రోజూ చేస్తూ ఇంటికి చేరుకోగానే కాసేపు దృశ్యశ్రవణ యంత్రంపై కాలక్షేప కార్యక్రమాలను చూసి, తరువాత భోజనం చేసి, నిద్ర. మరలా మరుసటి రోజు ఉదయాన్నే కార్యాలయం. కొన్ని కొన్ని సమయాలలో 'ఇదొక జీవితమా?'అనే విసుగు మొదలై జీవితంపట్ల విరక్తి కలుగుతుంటుంది. జీవితాన్ని సమస్యాత్మకంగా మార్చుకునేందుకు ఈ విసుగు మాత్రమే చాలు.

విసుగును తరిమివేసేందుకు ఏమి చేయాలనే విషయం పలువురికి తెలియడం లేదు. 'కొన్ని పనులను మరలా చేస్తున్నప్పుడు విసుగ్గా అనిపిస్తోంది'అనే భావన కలగడం వలన కొత్తగా వేరే విషయాన్ని చేసేందుకు ఆశిస్తుంటారు. కానీ, నిబద్ధత ఉన్నట్లయితే, విసుగు అనేది ఎదురుపడదు. ఒకే పనిని చేస్తున్నప్పటికీ, ఒక్కోరోజు అదొక కొత్త అనుభవాన్ని అందిస్తుంది.



# దిశ మారని నిబద్ధత!

ఒక పనిని చేస్తున్నప్పుడు, ఎప్పుడైనా దిశ మారిపోవడమనేది సహజమే. ఇష్టపడి నడుస్తోన్న బాటనుంచి ప్రక్కకు తొలగి నడవడం, అలవాటైన బాటలోనే తప్పుడు వక్రమార్గంలోకి వెళ్ళడం వంటివి జరిగినప్పుడు, కలత చెందుతూ, లేనిపోని వేదనలో మునిగిపోరాదు. ''అరె! తప్పు జరిగిందే?'' అనుకుని, అలసటతో అక్కడే నిలిచిపోకూడదు. సంభాలించుకుని సరైన మార్గంలోకి చేరుకోవడమే ముఖ్యం.


దారి తప్పడమనేది సాధారణంగా ఎందుకు జరుగుతుంటుంది? లక్ష్యాన్ని వదిలేయడం వలన జరుగుతుంటుంది. ఇందువెనుకనున్న కారణాలు, ఆసక్తి తగ్గిపోవడం మరియు లక్ష్యాన్ని చేరుకోలేమనే సందిగ్ధత. మీ యొక్క కలలు, లక్ష్యాలపట్ల నమ్మకాన్ని కలిగివుండండి. నిబద్ధతతో ఆ దిశలో పురోగమించండి. ఏమాత్రం వెనక్కి తగ్గవద్దు. తత్ఫలితంగా అనుకున్నది జరుగుతుంది.

# మరచిపోవడమే నిబద్ధత!

ఏ పనినైనా నిబద్ధతతో చేయాలనుకుంటే మిగతా అన్నింటినీ మరచిపోవాలి. పిల్లలు పాఠాలను చదువుతున్నప్పుడు, సెలవురోజులలో ఆడుకున్న క్రికెట్ గురించో, ఎప్పుడో చూసిన కార్టూన్ చలనచిత్రాలను గురించో ఆలోచిస్తూ వున్నట్లయితే, సరిగ్గా చదివేందుకు కుదరదు. యాంత్రికంగా పెదవులు పాఠాలను ఉచ్ఛరిస్తుండగా, మనస్సు ఎక్కడో చక్కర్లు కొడుతుంటుంది. చదివినది మెదడుకు ఎక్కదు.

సాధించాలని ఆతృత పడుతుండే ఒక శాస్త్రవేత్త, ప్రయోగశాలలో ఉన్నప్పుడు బయటి ప్రపంచాన్నే మరచిపోతుంటాడు. బయట జడివాన కురుస్తోందా, ఎండలు మండిపోతున్నాయా...అంటూ ఏ ఒక్క విషయం ఆయన దృష్టికి చేరదు. అదే ప్రయోగశాలలోని వేర్వేరు విభాగాలలో వేర్వేరు పరిశోధనలు జరుగుతూవుండొచ్చు. కానీ, ఆయన ఏమాత్రం పట్టించుకోడు. తన పరిశోధనపట్ల దృష్టిని కేంద్రీకరిస్తుంటాడు. ఈవిధమైన నిబద్ధతతో ఉంటుండేవారే, తమ యొక్క లక్ష్యాలను సాధిస్తుంటారు.

మీ దైనందిన జీవితంలో ఈవిధంగా మరచిపోవడం, ఆలోచించడం జరుగుతూనేవుంటుంది. ఒక్కొక్క క్షణంలో కొన్ని కొన్ని విషయాలు మరచిపోవడం జరుగుతుంటుంది. వేరే విషయాలు గుర్తుకువస్తుంటాయి. కార్యాలయంలోకి అడుగుపెట్టి, పని చేయడానికి మొదలుపెట్టగానే, కుటుంబాన్ని గురించిన ఆలోచనలే మరచిపోవడం జరుగుతుంటుంది. సాయంత్రం పనులను ముగించి, ఇంటికి తిరిగి వెళ్ళున్నప్పుడే భార్యాబిడ్డలను గురించిన జ్ఞాపకాలు వస్తుంటాయి. జీవితంలో ఒక విషయాన్ని మరచిపోయి ఇంకో విషయాన్ని నిబద్ధతతో ఆలోచించడం జరుగుతుంటుంది.



# నిబద్ధత సూక్తులు!

❖ మీకు నిబద్ధతలేని ఒక పనిలో, మీరు విజయాన్ని అందుకోలేరు. నిబద్ధతతో చేస్తుండే ఏ పనిలోనైనా మీకు అపజయమే ఉండదు.

❖ విజయాన్ని అందుకోవాలంటే, మీ ఏం చేస్తున్నారనే విషయాన్ని అవగతం చేసుకున్న పిదప చేయండి. మీ పనిని నిబద్ధతతో, నమ్మకంతో చేయండి.

❖ జీవితంలో మీరు కోరుకునేదానిని పొందేందుకైన మొదటిమెట్టు. మీకు ఏమి కావాలనే విషయంలో స్పష్టతను కలిగివుండటం, రెండవమెట్టు. దానిని అందుకునేందుకు నిబద్ధతతో నిరంతర కృషిని చేయడం.

❖ ఒక విజయవంతమైన మనిషికి, ఇతరులకు మధ్యనున్న భేదం బలానికి సంబంధించిన లోపం కాదు; తెలివితేటల లోపం కాదు. నిబద్ధతకు సంబంధించిన లోపమే.

❖ తనను తాను అర్థం చేసుకునేందుకు అత్యుత్తమమార్గం కార్య నిర్వహణే. మీకు సంబంధించిన పనిని నిబద్ధతతో చేసి ముగించండి. మీ యొక్క అర్హత, ప్రతిభ ఏమిటనే విషయం మీరే అర్థం చేసుకునేందుకు కుదురుతుంది.

❖ జీవితం అనేదే నిబద్ధత యొక్క ప్రతిఫలమే. నిబద్ధతలేని పనులను చేస్తుండేవారికి ఉత్తమమైన జీవితం లభించదు.

❖ ఒక్కొక్క పనిని నిబద్ధతతో చేస్తూ ఉండేచోట అభివృద్ధి అనేది దానంతటకు అదే వస్తుంటుంది.

❖ మీరు నమ్ముతుండే ఒక పనిని నిబద్ధతతో, ఆసక్తితో చేయండి. దానిని మీరు ఋజువర్తనతో, ఎటువంటి సంకోచం లేకుండా చేస్తున్నప్పుడు, అందులో మీ యొక్క విజయాన్ని ఏ ఒక్కరూ, ఎట్టి పరిస్థితులలో అడ్డుకోలేరు.

❖ ఒకతనికి నేర్పించిన విషయాన్ని, అతను దానిని మరచిపోవచ్చు. ఒకరికి చేసి చూపించినప్పుడు అది అతనికి జ్ఞాపకం ఉండవచ్చు. అతనిని కార్యరంగంలోకి దింపినట్లయితే, ఖచ్చితంగా దానిని అర్థం చేసుకుని వరుసగా చేయడాన్ని మొదలుపెడతాడు.

❖ ఒక పనిని మీరు ఎంతటి నిబద్ధతతో చేసేందుకు కుదురుతుందనే విషయాన్ని మీరే తీర్మానిస్తుంటారు. మీ యొక్క హద్దులను కుంచించేవిధంగా చేయవద్దు.

❖ మీరు ఏ పనిని చేయడానికి ఇష్టపడతారో, రోజూ అటువంటి రెండు మూడు పనులను చేయడాన్ని అలవాటు చేసుకోండి. కాలగమనంలో అటువంటి పనులపట్ల మీలోనున్న అయిష్టత మాయమైపోతుంది. మీ యొక్క బాధ్యతలను నిబద్ధతతో చేసేందుకు ఇది సాయపడుతుంటుంది.


❖ ధైర్యం, నిరంతరకృషి, నిబద్ధత, ఈ మూడింటి ద్వారానే మీ జీవితములో సంతోషం ఉప్పొంగుతూ, కొనసాగుతుంటుంది.


❖ మీరు నిబద్ధత చూపించని ఒక పనిలో నూరుశాతము కృషిని, అంకితభావాన్ని చూపించేందుకు కుదరదు. చివరకు, దానికి సంబంధించిన ఫలితం, మీకు ఏమరుపాటును కలిగించేదిగా ఉంటుంటుంది.

❖ జీవితం యొక్క తీయదనాన్ని రుచి చూసేందుకు ఒకే ఒక మార్గం, ఏ పనిలోనైనా సంపూర్ణ నిబద్ధతను చూపించడమే.

❖ ఏమీ చేయనప్పుడు, మనం శక్తిహీనులుగా భావిస్తుంటాము. కానీ, ఒక పనిని నిబద్ధతతో చేయడాన్ని మొదలుపెట్టినప్పుడు, మనం ఎటువంటి మార్పులనైనా చేయగలమనే దృఢనమ్మకము మన మనస్సులో బలపడుతుంటుంది. ●




The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted
Dhotis Brands
RAMRAJ
ACHARYA
PANCHAKACHAM DHOTIS
Traditonal
Panjakacham Dhotis
Shop Online @ www.ramrajcotton.in


The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted
Dhotis Brands
Culture India™
TRADITIONAL KURTAS • DHOTIS
BY
RAMRAJ
CULTURAL
Vibe
CULTURE WITH
A MODERN TWIST
Shop Online @ www.ramrajcotton.in

The Brand Trust Report - India Study 2021
Power of Trust

India's Most Trusted
Dhotis Brands

# RAMRAJ ©

# LITTLE STARS ®

## KIDS DHOTIS • SHIRTS • KURTAS




Kokhila®
WOMEN'S INNERWEARS
BY
RAMRAJ
SOFT.
Stylish.
STRONG.
Experience the feather-light touch of Kokhila innerwear, crafted with premium cotton for unmatched comfort every day. Designed to move with you, it's the perfect blend of elegance and style.
SCAN QR CODE FOR STORE LOCATION
Available at company showroom & All leading Textile Shop Shop online at

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**

## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు



(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు



(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**



# నిబద్ధత - ప్రార్థన!

ఏ పనినైనా నిబద్ధతతో చేయాలనుకున్నప్పుడు, ఆ పని దేవుడిని తలుచుకుంటూ చేసే ప్రార్థనలాగ ఉండాలి. గాంధీమహాత్ముడు ప్రార్థనను 'దేవునితో మాట్లాడే సమయం'అని వర్ణించారు. ఒకసారి తమ స్నేహితుని ఇంటికి వెళ్ళారు గాంధీజీ. ఆ సమయంలో ఆయన స్నేహితుడు ప్రార్థన చేస్తున్నాడు. గాంధీజీ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఆయన త్వరత్వరగా తన ప్రార్థనను ముగించాడు.

''ఎందుకిలా చేశారు?''అంటూ గాంధీజీ బాధపడ్డారు. ''మీరు ఎంతో ముఖ్యమైన పెద్దమనిషి. మీతో మాట్లాడవలసివున్నందున ప్రార్థనను త్వరగా ముగించుకున్నాను''అని బదులిచ్చాడు ఆ స్నేహితుడు. అందుకు గాంధీజీ, ''దేవుడు నాకంటే ముఖ్యమైన పెద్దాయన కదా? ఆయనతో మీరు మాట్లాడుతున్నప్పుడు, ఆయనతో పోల్చుతున్నప్పుడు ఒక సాధారణ వ్యక్తినైన నేను వేచియుండాలి. అదే కదా నిజం''అంటూ బదులిచ్చాడు.

గాంధీజీ అభిప్రాయం ప్రకారం, ప్రార్థన అనేది ఒక ఆచార నియమము కాదు, బేరం కాదు, దేవునితో మనం మాట్లాడుతుండే విలువైన సమయం. భక్తితో ప్రార్థన అనేది ఆత్మార్పణగా ఉండాలి. కేవలం మంత్రాలను పెదవులతో ఉచ్ఛరిస్తుండటం, గంటను కొట్టడం, కేకలు వేయడం, పాడటం మాత్రమే ప్రార్థన కాదు. అది మనస్సు నుండి రావాలి. 'దీనిని నెరవేరిస్తే నీ గుడికి వస్తాను', 'గుండు కొట్టించుకుంటాను'అంటూ బేరం మాట్లాడకూడదు. అయితే ఇది పూర్తిగా తప్పు అని చెప్పడం లేదు. దీనిని దాటి చేస్తుండే ప్రార్థన ఇంకా సుఖవంతమైనది. స్వచ్ఛమైనది. మనకు ఏదైనా చేయాలంటే, దేవుడు ప్రతిఫలాన్ని ఎదురుచూడడు. భక్తిభావన, కృతజ్ఞత భావన సహజసిద్ధంగా హృదయంలో అభివృద్ధి చెందాలి.

ఒక కథ. ఒక దట్టమైన అడవిలో ఒక చెట్టు క్రింద కూర్చుని దీర్ఘధ్యానంలో మునిగిపోయాడు ఓ సన్యాసి. సూర్యాస్తమయం తదనంతరం చీకటిపడసాగింది. అప్పుడు ఒక గ్రామస్థుడు వేగాతివేగంగా అడవిలోకి ప్రవేశించి, ఆ చెట్టు ప్రక్కనున్న దారిలో పరుగులు పెట్టుకుంటూ వచ్చాడు.

''కొడుకా...బంగారం...నువ్వెక్కడ?!''అని బిగ్గరగా కేకలు పెడుతూ ఆవైపుకు వచ్చాడతను. ప్రశాంతంగానున్న ఆ అడవిలో ఎండిపోయిన ఆకులపై అతను వేగంగా పరుగెత్తడం వలన ఏర్పడుతోన్న శబ్దాలు, అతని కర్ణకఠోరమైన కంఠధ్వని విని, ధ్యానం చేస్తోన్న సన్యాసి యొక్క కోపం అగ్నిపర్వతంలాగ రగిలిపోయింది. 'అతను ఈ దారినుంచే కదా తిరిగి రావాలి...అతను వచ్చిన తరువాత చూసుకుందాం'అనుకుంటూ వేచియున్నాడు.

కాసేపటి తరువాత ఒక చిన్నారిని ఎత్తుకుని ఆవైపుకు వచ్చాడతను. అతనికి అడ్డుపడిన సన్యాసి, ''నీకు సహనం అనేదే లేదా?

నేను ధ్యానం చేస్తోన్న విషయాన్ని నువ్వు చూడలేదా? కేకలు వేస్తూ, గొడవ గొడవ చేసి నా ధ్యానాన్ని చెడగొట్టావు''అంటూ కోపంతో అరిచాడు.

భయంతో వణికిపోయిన ఆ వ్యక్తి, అణకువతో ఆ సన్యాసికి నమస్కరించి, ''నన్ను మన్నించండి. మీరు ఇక్కడ కూర్చున్న విషయాన్ని నేను గమనించలేదు''అని చెప్పాడు. సన్యాసి సమాధానపడలేదు.

''ఏంటి? నేను ఇక్కడ కూర్చుని వుండటాన్ని చూడలేదా? నీకు కళ్ళు కనబడటం లేదా?''అంటూ మరలా కోపంతో అరిచాడు.

ఆ వ్యక్తి నిదానంగా, ''లేదు స్వామీ! నా కొడుకు సాయంత్రంపూట తన స్నేహితులతో కలసి ఆడుకునేందుకు అడవి ప్రక్కకు వచ్చాడు. తనతోపాటు వచ్చిన పిల్లలందరూ ఇళ్ళకు చేరుకున్నారు. తను మాత్రము రాలేదు...ఏదైనా సరస్సులో మునిగిపోయి వుంటాడేమో...క్రూరమృగాలకు చిక్కిపోయివుంటాడేమో? అనే భయంతో తనను వెదికేందుకు పరుగులు పెట్టాను. నా ధ్యాస తనపైనే ఉండటం వలన నేను మిమ్మల్ని చూడలేదు''అని చెప్పి, మరలా మన్నించమని అభ్యర్థించాడు.

సన్యాసి వదిలే విధంగా లేడు. ''కారణం ఏదైనప్పటికీ, దేవుని తలుచుకుంటూ ధ్యానిస్తూవున్న నన్ను ఇబ్బందులు పెట్టడం తప్పు''అని అన్నాడు.

అప్పుడు సదరు గ్రామస్థుడు, ఆ సన్యాసివైపు చూస్తూ, ''ధ్యానంలో మునిగిపోయిన మీకు, నేను పరుగులు పెట్టినది, అరిచినది అన్నీ తెలుస్తున్నాయి. కాబట్టి మీ ధ్యానం చెడిపోయింది. అయితే నా కొడుకును వెదుకుతూ పరుగులు పెట్టిన నేను, కంటి ముందున్న మిమ్మల్ని గమనించలేదు. నా దృష్టి అంతా నా కొడుకుపైనే ఉంది. అందుకే వేరే ఏదీ నా కంట్లో పడలేదు. అయితే నేను వేసిన సాధారణ కేకలే మీ ధ్యానాన్ని చెడగొట్టాయంటే ఎలాగ? నా కుమారునిపట్ల నాకు ఉన్నంత నిబద్ధత, దేవునిపట్ల మీకు లేదే? నిబద్ధత లేని ఈ ధ్యానం వలన మీకు ఎటువంటి ఫలితం లభిస్తుంది? మీ తప్పును ఇతరుల నెత్తిపై పెట్టాలనుకోవడం తప్పు కదా?''అని ప్రశ్నించాడు.

అప్పుడే ఆ సన్యాసికి తన తప్పు తెలిసివచ్చింది. తనకు జ్ఞానోపదేశం చేసిన ఆ గ్రామస్థునికి నమస్కరించి బయలుదేరాడు.

ఏ పనిని చేసినప్పటికీ, అందులో పూర్తి నిబద్ధతను చూపించాలి. ఆవిధంగా పనిలో మునిగిపోతుండేవారే జయిస్తుంటారు. ప్రార్థన కూడ అటువంటిదే. ఎక్కువమంది ఏవేవో అవసరాలకోసం ప్రార్థనలు చేస్తుంటారు. ఆ బస్సు వెంటనే రావాలనుకుంటూ ఒక బస్స్టాపులో నిలబడి ప్రార్థన చేస్తోన్న ఒకతని ముందు ప్రత్యక్షమైన దేవుడు, ''నీకు ఏం వరం కావాలి?''అని అడిగినట్లయితే, ''ఆ బస్సును వెంటనే రమ్మని చెప్పు, నిన్నెవరు పిలిచారు?''అని చెప్పినా, చెప్పవచ్చు.

దేవుడు మనముందు ప్రత్యక్షమై ''ఏం కావాలి?'' అని చిరునవ్వుతో అడిగినప్పుడు, ''నువ్వే కావాలయ్యా. నీకంటే అత్యుత్తమమైనది ఏదీ లేదు. నువ్వే వచ్చినప్పుడు, నీకంటే తక్కువైనదానిని నీ నుంచి నేను పొందేందుకు కుదురుతుందా?!''అని చెప్పడమే నిబద్ధతతో కూడిన ప్రార్థన.

మాటలలో, కార్యాచరణలో నిబద్ధత కలిగిన వ్యక్తి యొక్క వ్యక్తిత్వం ప్రకాశవంతంగా ఉంటుంటుంది. నిబద్ధత అంటే ఏదైనా ఒక పనిని చేయాలనుకున్నప్పుడు, లేక ఏదైనా ఒక నిర్ణయాన్ని తీసుకోవాలనుకున్నప్పుడు, ఆ యా విషయాలకు సంబంధించి దృఢ చిత్తాన్ని కలిగివుండటమే. నిబద్ధతతో ఉంటుండే వ్యక్తి, ధైర్యంగా ఉంటూ, తను అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించడం జరుగుతుంటుంది. ●

గౌరవమియులకు... RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి


# తేటతెలుపు

భావనలు

**THEATA TELUPU**

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 4

జూలై, 2025

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,

A2, క్రింది అంతస్తు, నెం:110,

ట్రినిటీ కాంప్లెక్స్, నాలుగవ అవెన్యూ,

అశోక్ నగర్, చెన్నై - 600 083.

చరవాణి : 99529 20801

email : contacttharu@gmail.com


ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.


Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

# నిబద్ధతతో స్వప్నాన్ని వీక్షించగలరు!

గుఱ్ఱపు పందేలలో పాల్గొనే గుఱ్ఱాలకు శిక్షణను అందించే ఒకరికి కుమారునిగా జన్మించాడు మాంటీ రాబర్ట్స్. తండ్రి అమెరికాలోని ఒక్కొక్క నగరానికి వెళ్ళొస్తుంటాడు. అక్కడ గుఱ్ఱాలను పెంచుతుండే యజమానులకు తన ప్రతిభాపాటవాలను గురించి వివరిస్తుంటాడు. వాళ్ళు పెంచుతుండే గుఱ్ఱాలకు తగిన శిక్షణను అందిస్తుంటాడు.

అతను ప్రతిభావంతుడైన శిక్షకుడు. ఒక ఫార్మ్‌లో ఉంటుండే ఏయే గుఱ్ఱాలు పందేనికి తగినవనే విషయాన్ని ఒకటి రెండు రోజులలోనే అతను కనిపెట్టేస్తుంటాడు. వాటిని విడిగా కట్టివేసి, వాటికి శిక్షణ అందిస్తుంటాడు. అతను కొన్ని నెలలపాటు శిక్షణ ఇస్తే చాలు, ఆ యా గుఱ్ఱాలు విజయాన్ని సాధించగల శక్తిని పొందుతుంటాయి. పందేలలో బహుమతులను కుప్పలుకుప్పలుగా పేర్చుతుంటాయి. గుఱ్ఱాల యజమానులు చాలా తెలివైనవారు. తమ పనివాళ్ళను సామర్థ్యంగా మాంటీ రాబర్ట్స్ తండ్రిని దొంగచాటుగా చూస్తూ శిక్షణ పద్ధతులను నేర్చుకోమని చెప్పి, ఆ యా పనివాళ్ళు తగిన శిక్షణను పొందగానే మాంటీ రాబర్ట్స్ తండ్రిని తరిమివేస్తుంటారు.


తత్ఫలితంగా మాంటీ రాబర్ట్స్ పదవ తరగతి చేరుకునేలోపు పలు పాఠశాలలకు మారడం జరిగింది. అటువంటప్పుడు ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులందరికీ ఒక పరీక్షను పెట్టాడు. 'పెద్దయిన తరువాత మీరు ఏమి కావాలనుకుంటున్నారు? మీ కల ఏమిటి? దానిని వివరిస్తూ ఒక వ్యాసాన్ని వ్రాయండి' అనేదే ఆ ఉపాధ్యాయుడు విద్యార్థులకు పెట్టిన పరీక్ష.

మాంటీ సెలవురోజులలో తన తండ్రితోపాటు గుఱ్ఱాలకొట్టాలకు వెళ్తుంటాడు. అతనికి గుఱ్ఱాలంటే చాలా ఇష్టం. గుఱ్ఱాలు తమ శరీరాలను అటు ఇటు కదిలిస్తూ, బాడీలాంగ్వేజ్ ద్వారా మాట్లాడుకుంటుండటాన్ని అతను గమనించాడు. భయం, సందిగ్ధత, ప్రేమ, సంతోషం అంటూ ఒక్కొక్క విషయాన్ని అవి ఏవిధంగా వ్యక్తీకరిస్తున్నాయనే విషయాన్ని అర్థం చేసుకున్నాడు. క్లుప్తముగా చెప్పాలంటే, గుఱ్ఱాల భాష అతనికి తెలుసు. ఆ చిన్న వయస్సులోనే అతను గుఱ్ఱాలతో మాట్లాడుతూ, వాటిని వశపరుచుకోవడాన్ని నేర్చుకున్నాడు. తన తండ్రి కంటే అత్యుత్తమ శిక్షకునిగా మారాలనేది అతని ఆశ. అందుకు తగిన కృషిని నిబద్ధతతో చేయసాగాడు.

ఉపాధ్యాయుడు చెప్పిన ఆ రాత్రే అతను ఏడు పేజీలలో వివరంగా ఓ వ్యాసాన్ని వ్రాశాడు. ఒక పెద్ద గుఱ్ఱపు కొట్టానికి యజమానిగా మారిపోయి, ఆ గుఱ్ఱాలకు తగిన శిక్షణను అందించి, పలు పందేలలో జయించాలనే తన కలను అతను నిబద్ధతతో చక్కగా వివరించి వ్రాసాడు. ఆ కల ఏ స్థాయికి అత్యుత్తమంగా ఉన్నదంటే, అతను తన గుఱ్ఱాల కొట్టాన్ని ఒక అందమైన చిత్రంలాగ చిత్రీకరించాడు. 200 ఎకరాల స్థలంలో ఫార్మ్. అందులో గుఱ్ఱాల కొట్టాలు. గుఱ్ఱాలు పరుగులు పెడుతూ శిక్షణను పొందేందుకు రేస్ ట్రాక్‌లు. గుఱ్ఱాలకు స్నానాలను చేయించేందుకు చిన్న చిన్న కొలనులు అంటూ అన్నీ అందులో ఉన్నాయి. ఆ గుఱ్ఱాల ఫార్మ్‌కు మధ్యలో 4,000 చదరపు అడుగుల స్థలంలో ఒక అందమైన భవంతిని తను నివసించేందుకు చిత్రీకరించాడు. 'ఇదే నేను కలలు కంటున్న గుఱ్ఱాల ఫార్మ్' అని వ్రాసి, ఆ మరుసటిరోజే సదరు ఉపాధ్యాయునికి అందించాడు. దానిని చూసిన ఉపాధ్యాయుడు పెదవి విరిచాడు.

రెండు రోజుల తరువాత ఆ ఉపాధ్యాయుడు అతనిని పిలిచాడు. ''నీకు నేను సున్న మార్కులనే వేస్తాను'' అని చెప్పాడు. ''ఎందుకు?!'' ఏమరుపాటుతో ప్రశ్నించాడు మాంటీ రాబర్ట్స్. ''నీ కల ఏమాత్రం నమ్మేవిధంగా లేదు. నీ దగ్గర అందుకు తగిన డబ్బులు కూడ లేవు కదా! ఒక బాటసారి కుటుంబంలో జన్మించావు. మీ నాన్నకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవు. సొంత ఇల్లు కూడ లేదు. ఒక గుఱ్ఱాల ఫార్మ్ ఏర్పాటు చేయాలంటే, చాలా డబ్బులు కావాలి. పొలాలను కొనాలి. ఉన్నతజాతి గుఱ్ఱాలను ఎక్కువ డబ్బులను ఖర్చు చేసి కొనాల్సివుంటుంది. వాటిని పెంచేందుకు డబ్బులు కావాలి. పందేలలో పాల్గొనేందుకు లైసెన్స్‌ను తీసుకోవాలి. ఇవన్నీ జరుగుతాయా? ఒకవేళ నీకు నమ్మకం ఉన్నప్పటికీ, ఇది జరిగే విషయం కాదు. ఈ పేపర్‌ను నీకే తిరిగి ఇచ్చేస్తున్నాను. నీ స్థాయికి తగినవిధంగా, నమ్మేవిధముగా వేరే ఒకటి వ్రాసి తీసుకుని రా. మంచి మార్కులను వేస్తాను'' అంటూ వివరించాడు సదరు ఉపాధ్యాయుడు.





మాంటీ శోకతప్త హృదయంతో తన కలల పేపరును తీసుకుని ఇంటికి చేరుకున్నాడు. జరిగిన విషయాన్ని తన తండ్రికి చెప్పాడు. ''ఇది చాలా ముఖ్యమైన విషయం. తొందరపడి దేనిని చేయవద్దు. నీ భవిష్యత్తుకు సంబంధించిన కల ఇది. నువ్వు ఏమి కావాలనుకుంటున్నావో అనే విషయాన్ని నువ్వే తీర్మానించుకోవాలి''అని చెప్పాడు ఆ తండ్రి.


రాత్రంతా ఆలోచించిన మాంటీ, మరుసటిరోజు స్పష్టమైన నిర్ణయంతో పాఠశాలకు వెళ్ళాడు. అదే కలల పేపర్‌ను ఉపాధ్యాయునికి అందించాడు. ''మీ మార్కులను మీరే పెట్టుకోండి. నా కలను నేనే పెట్టుకుంటాను''అని చెప్పాడు.

20 సంవత్సరాలలో మాంటీ కల నిజమయ్యింది. తను చిత్రీకరించిన విధంగానే గుఱ్ఱాల ఫార్మ్‌ను రూపొందించాడు. దాని మధ్య అందమైన భవంతిని నిర్మించుకుని జీవించసాగాడు. తను చదివిన పాఠశాలకు వెళ్ళి, తన కలల పేపర్‌ను వెదికి పట్టుకుని, అందంగా ఫ్రేమ్ కట్టించి, హాల్లో వ్రేలాడదీశాడు.

కొన్ని నెలల తదనంతరం, అతని ఉపాధ్యాయుడు, తన దగ్గర చదువుతోన్న విద్యార్థులకు గుఱ్ఱాలఫార్మ్‌ను చూపించేందుకు పిలుచుకుని వచ్చాడు. మాంటీ ఎటువంటి చేదు భావోద్వేగాన్ని వ్యక్తీకరించకుండా ఆయనను ఆహ్వానించాడు. ''నన్ను క్షమించు మాంటీ! మీవంటి పలువురి పిల్లల కలలను నేను ధ్వంసం చేశాను. ఎంతమంది కలలు నా వలన ధ్వంసమయ్యాయో నాకు తెలియదు. అదృష్టవశాత్తు నీకు, నీ కలల పట్ల అధికమైన నిబద్ధత ఉంది. అందువలన నీ కలలను నేను ధ్వంసం చేయలేకపోయాను. మంచిదే జరిగింది''అంటూ విచారవదనంతో చెప్పాడు అధ్యాపకుడు.

''ఎవరు, ఏమని అనినప్పటికీ, మీ మనస్సు చెప్పే విషయాలను వినండి. మీ కలలను ధ్వంసం చేసేందుకు ఏ ఒక్కరినీ అనుమతించవద్దు''అని చెబుతోన్న మాంటీ, ప్రస్తుతం ప్రపంచ ప్రసిద్ధి చెందిన గుఱ్ఱాల శిక్షకుడు. పలు దేశాల నాయకులు ఆయనను కలుసుకోవడం గర్వంగా భావిస్తున్నారు.

'ఒక్కొక్క మనిషికీ కొన్నివేల కలలు. ఒక్కొక్క కలను సాకారం చేసుకునేందుకు ఏమైనా చేయవచ్చు. ఒకదానిని పొందినప్పటికీ, ఇంకొకదానికోసం వెదుకుతూ మనస్సు పరుగులు పెడుతుంటుంది' అంటూ ప్రముఖ ఉర్దూ కవీశ్వరుడు మీర్జా గాలిబ్ వ్రాసిన ప్రసిద్ధ వచనాలు ఇవి. ఒక్కొక్కరికీ ఇవి సరిపోలుతుంటాయి. విజయవంతమైన ఒక క్రీడాకారుడు, ఒక పోటీ ముగిసిన మరుసటిరోజే ఇంకొక పోటీలో పాల్గొనేందుకు తగిన శిక్షణను పొందుతుంటాడు. ఎక్కడ స్తబ్దంగా ఉండిపోవడం లేదు. చిన్నారిలాగ కలలను కనండి, నది లాగ పరుగులు పెడుతూ ఉండండి!



# ఒక చిన్నారిలాగ నిబద్ధతను వ్యక్తీకరించండి!

ఏ ఒక్క విషయంలోనూ నిబద్ధతను చూపించే మనస్సు మనకు ఏ వయస్సులో ఏర్పడుతుంటుంది? ఈ విషయమై అమెరికాలో ఒక సర్వేక్షణను జరిపించారు. ప్రసిద్ధి చెందిన 'వాషింగ్టన్ పోస్ట్' అనే పత్రిక ఈ సర్వేక్షణను నిర్వహించింది. ఈ సర్వేక్షణకు జోషువా బెల్ అనే సంగీత విద్వాంసుడు సాయపడ్డాడు.

ప్రసిద్ధి చెందిన వయోలిన్ విద్వాంసుడైన జోషువా, ఆయన, ఒక ప్రాంగణంలో సంగీత కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాడని తెలిసినట్లయితే, ఎంతోమంది పోటీలు పడుతూ టిక్కెట్లను కొనుక్కుంటుంటారు. ఆ ప్రాంగణం నిండిపోతుంటుంది. బోస్టన్ నగరములో అతను నిర్వహించిన సంగీత కార్యక్రమానికి ఒక టిక్కెట్ ధర 100 డాలర్లు. అన్ని టిక్కెట్లు అమ్ముడుపోయాయి. ప్రాంగణంలో కూర్చునేందుకు చోటులేనివిధంగా జనం హాజరయ్యారు.

ఆ కార్యక్రమం జరిగిన రెండు రోజుల తదనంతరమే ఒక సర్వేక్షణ నిర్వహించబడింది. జోషువా బెల్ తనను గుర్తించలేనివిధంగా ఆకృతిని మార్చుకుని, తలపై టోపీ పెట్టుకుని, ముఖానికి సగభాగం చేతిగుడ్డతో కప్పుకుని, వాషిగ్టంన్ మహానగరం రైల్వే సొరంగమార్గంలో వయోలిన్ వాయించేందుకు వచ్చాడు. అది ఉదయాన్నే అందరూ హడావిడిగా పనులకు పరుగులు పెడుతుండే సమయం.

ఎదురుచూడని ప్రదేశంలో మనం చూసే అందాన్ని ఆరాధిస్తామా? ఒక వీనులవిందైన సంగీతాన్ని ఎక్కడ వినినప్పటికీ ఆనందిస్తున్నామా? లేక ప్రదేశాన్ని, సమయాన్ని అనుసరించి మన ఇష్టం మారిపోతుంటుందా? ఈ విషయాల్ని కనిపెట్టేందుకే ఆ సర్వేక్షణను నిర్వహించారు.

జోషువా ఎప్పటిలాగానే తాను వాయించే అదే 35 లక్షల విలువైన వయోలిన్‌ను ఉపయోగిస్తూనే సంగీతాన్ని అందించాడు. అయితే అది గౌరవనీయమైన వేదిక కాదు. రైల్వే సొరంగమార్గంలో ఒక ప్రక్కన కూర్చుని ఆయన వయోలిన్‌ను వాయించసాగాడు. ఈవిధంగా యాచకులే చేస్తుంటారు. కానీ, సంగీతమేధావి బాగ్ వాయించిన ప్రసిద్ధి చెందిన సంగీతాన్ని జోషువా 45 నిముషాలపాటు వాయించాడు. అత్యున్నతమైన అతని సంగీతాన్ని వినేందుకే ఎంతోమంది అతని కార్యక్రమాలకు పోటీలుపడి టిక్కెట్లను కొనుక్కుంటుంటారు. ప్రస్తుతం తను చాలా సాధారణమైన ప్రదేశములో కూర్చుని వయోలిన్‌ను వాయించసాగాడు.

కొన్నివేలమంది ఆ సొరంగమార్గం నుంచి వెళ్ళారు. జోషువా తన సంగీత కార్యక్రమాన్ని ప్రారంభించిన మూడు నిముషాల తదనంతరమే ఈ విధంగా ఒక సంగీత కార్యక్రమం జరుగుతున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించారు. ఒకే ఒక నడివయస్సు వ్యక్తి, తన వేగాన్ని తగ్గించుకుని జోషువావైపు తిరిగి చూశాడు. వెంటనే తన గడియారాన్ని చూసుకున్నాడు. మరుక్షణమే వేగముగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. ఇంకో నిముషం గడిచిన పిదప ఒక మహిళ, తన వేగాన్ని తగ్గించుకోకుండా, నిలబడకుండా, జోషువా ముందు ఒక డాలర్‌ను విసిరేసి వెళ్ళిపోయింది. ఇంకాసేపటి తరువాత అటువైపు వచ్చిన ఒక వ్యక్తి, గోడకు ఆనుకుని నిలబడి, కాసేపు అలాగే ఉన్నాడు. ఆ తరువాత గడియారాన్ని చూసుకుని పరుగులు పెట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆశ్చర్యపరిచేవిధంగా జోషువా సంగీతాన్ని వింటూ ఆనందించింది చిన్నపిల్లలే. ఒక మూడేళ్ళ పసిబాలుడు, తన చేయిని పట్టుకున్న తల్లి చేతిని విదిలించుకుని, జోషువా ముందుకు వచ్చి నిలబడి సంగీతాన్ని ఆస్వాదించాడు. ఆ బాలుడి తల్లి, అతడిని అక్కడ్నుంచి ఈడ్చుకుంటూ వెళ్ళాల్సిన పరిస్థితి. అదేవిధంగా అటుగా వస్తుండే పిల్లలు సొరంగమార్గం ముగింపు వరకు అప్పుడప్పుడు తిరిగి తిరిగి చూస్తూ నిలబడ్డారు. తల్లిదండ్రులు వారిని అదిలిస్తూ, ఈడ్చుకుంటూ పిలుచుకుని వెళ్ళసాగారు. వయోలిన్‌ను మ్రోగించడం మొదలు పెట్టిన 45 నిముషాలలో కేవలం ఆరుగురు మాత్రమే నిలబడివున్నారు. 20 మంది డబ్బులను అందించారు. సాధారణంగా జోషువా తన కచ్చేరీని ముగిస్తున్నప్పుడు, కరతాళ ధ్వనులు చెవులకు చిల్లులు పడే విధంగా చేస్తుంటాయి. ఇక్కడ ఆయన కార్యక్రమాన్ని ముగిస్తున్నప్పుడు ఒక్కరు కూడ చప్పట్లు కొట్టలేదు.

కారణం ఏమిటి? ఉద్యోగం, పరిస్థితులను అనుసరించి మన యొక్క నిబద్ధత మారిపోతుంటుంది. కానీ, పిల్లలు ఎటువంటి పరిస్థితులలోనైనా ఒకేవిధంగా ఉంటుంటారు. నిబద్ధతను వ్యక్తీకరించడములో మనం చిన్నారులలాగ ఉండాలి.



**పి**ల్లలు పెరిగి, పెద్దవారై టీనేజ్ ప్రాయాన్ని చేరుకునేంతవరకు ఆవిధంగానే ఉంటుంటారు. జపాన్‌లో ఒక సర్వేక్షణ ద్వారా ఈ విషయాన్ని నిరూపించారు. ఒక ఉద్యానవనంలోని బల్లపై, ఒక తండ్రి, అతని టీనేజ్ కుమారుడు కూర్చుని వున్నారు. వారి ప్రక్కనే సర్వేక్షణ కోసం ఒక తల్లిక, ఆమె కుమారుడైన ఓ చిన్నారి వచ్చి కూర్చున్నారు.

వచ్చినప్పట్నుంచి ఆ తల్లి, ''నువ్వు, నీ అన్నలాగ మంచివాడివి కాదు, సరిగ్గా చదవడం లేదు''అని తిడుతూనేవుంది. ఆ చిన్నారి బాలుడు తల వంచుకుని కూర్చునివున్నాడు. ''నీకు లెక్కల్లో ఎన్ని మార్కులు?''అని తల్లి ప్రశ్నించగా, ఆ చిన్నారి వంచిన తలను పైకెత్తకుండా, ''88 మార్కులు''అని బదులిచ్చాడు. ''ఏమిటి, మీ అన్నయ్యలాగ నువ్వు 100 మార్కులను పొందలేవా? నిన్ను చూస్తేనే నాకు అవమానంగా ఉంది''అంటూ అరిచింది ఆ తల్లి.

ప్రక్కనే తన తండ్రితోపాటు కూర్చునివున్న టీనేజ్ కుర్రాడు, ఆ దృశ్యాన్ని చూస్తూ, ఆ తల్లిని విమర్శించేందుకు సిద్ధమయ్యాడు. అప్పుడు ఆ యువకుని తండ్రి, అతని చేతులను గట్టిగా పట్టుకుని, ''వద్దు, నువ్వు తల దూర్చవద్దు. అది సరికాదు''అంటూ కనుసైగలతోనే హెచ్చరించాడు.

అయితే ఆ తల్లి, తన కుమారుడిని తిడుతూనే ఉంది. ''నువ్వు ఎందుకూ పనికిరావు. ఓడిపోయిన శుంఠవి''అంటూ ఆమె తిడుతూనే వుండగా, ఆపైన భరించలేకపోయిన టీనేజ్ యువకుడు, ఆమె మాటలకు అడ్డుపడుతూ, ''చూడండీ, ఒక చిన్నారిని ఈవిధంగా తిట్టడం సరికాదు. తనకు మీరే ప్రక్కబలంగా ఉండాలి. ఈవిధంగా తన మనస్సును గాయపరిస్తే ఎలాగ?''అంటూ ప్రశ్నించాడు.

''మా కుటుంబ విషయాలలో తలదూర్చేందుకు నువ్వెవరవు?'' అంటూ ఆ తల్లి కోపావేశంతో ప్రశ్నించగా, ''చిన్నారులను ఎవరు తిట్టినప్పటికీ, నేను ప్రశ్నిస్తాను''అని ఆ యువకుడు చెప్పగా, ఆ తల్లి కోపంతో అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోగా, ఆ చిన్నారి బాలుడు అక్కడే ఉన్నాడు. ఆ యువకుడు బాలుని దగ్గరకెళ్ళి కూర్చుని, ''నువ్వు ఓడిపోలేదు. ఖచ్చితంగా నువ్వు జయిస్తావు. నిన్ను నువ్వు నమ్ము. అమ్మ, నీపట్లనున్న అక్కరవల్లనే ఆవిధంగా మాట్లాడుతోంది. ఆమెను ఎట్టి పరిస్థితులలో తప్పుగా భావించవద్దు''అంటూ ఓదార్పు వచనాలను పలికాడు.

ఈ సర్వేక్షణలో పలువురు యువతీయువకులు ఈ విధంగానే ప్రవర్తించారు. జీవితములో ఎదురవుతుండే ఒత్తిళ్ళే, ఆ తదనంతర కాలములో వారి నిబద్ధతను తగ్గిస్తుందనుకుంటా! దాని నుంచి బయటపడాలి.




# మన విధివ్రాతను మార్చివేసే నిబద్ధత!

ఒక వ్యక్తి రైల్లో యాచించడం మొదలుపెట్టాడు. బాగా ఒత్తిడిగానున్న ఒక పెట్టెలోకి ఎక్కి, అందరూ తనవైపు చూసేవిధంగా పెద్ద గొంతుతో కన్నీటిని కలిపి యాచించాలి. ఆ తరువాత స్టేషన్లో శ్రద్ధగా క్రిందికి దిగాలి. లేకపోతే టిక్కెట్ కలెక్టర్ దగ్గర చిక్కుకుపోయి, సమస్యలు ఎదురవుతాయి. ఇన్ని సమస్యలకు మధ్య దయనీయంగా యాచించినప్పటికీ, రైలుపెట్టెలోనున్న 100 మందిలో నలుగురైదుగురు మాత్రమే కొన్ని చిల్లర నాణేలను విసిరివేస్తుంటారు. కొన్ని రోజులకు భోజనానికి సరిపడా డబ్బులు. కొన్ని రోజులలో టీ త్రాగేందుకు తగినన్ని డబ్బులే లభిస్తుంటాయి. 'ఈ ప్రపంచంలో నాకంటే దయనీయమైన వ్యక్తులు వేరెవ్వరూ లేరు'అని భావిస్తూ, జీవితాన్ని నెట్టుకురాసాగాడు ఆ బిచ్చగాడు.

ఒకరోజు రైల్లో యాచిస్తున్నప్పుడు, తళుక్కున మెరుస్తుండే తెల్లటి దుస్తులను ధరించిన ఒక పెద్దాయనను చూశాడు. 'ఇతను ఒక గొప్ప ధనవంతునిగా ఉండొచ్చు. ఆయనను యాచిస్తే ఖచ్చితంగా చాలా డబ్బులను దానం చేస్తాడు'అని భావిస్తూ, ఆయన ముందుకెళ్ళి నిలబడి యాచించాడు. ఎప్పటిలాగానే, పెద్దగా అరుస్తూ, కన్నీటిని కారుస్తూ, దయనీయంగా యాచించాడు.

ఆ పెద్దాయన ఇతనివైపు చూస్తూ, ''మీరు ఎప్పుడూ యాచిస్తూనే ఉన్నారు కదా! ఎవరికైనా మీరు ఏమైనా ఇచ్చారా?''అని ప్రశ్నించాడు. ఇతను సందిగ్ధతతో, ''అయ్యా, నేను బిచ్చగాడిని. నేను అడుక్కోగలను, అంతే! నా దగ్గర ఏముంది, ఎవరికైనా ఇవ్వడానికి?''అంటూ విరక్తితో బదులిచ్చాడు. ''మీరు ఎవ్వరికీ ఏమీ ఇవ్వలేనప్పుడు, వాళ్ళ దగ్గర్నుంచి ఏమైనా అడిగేందుకు మీకు ఎలాంటి హక్కు ఉంది?''అంటూ స్పష్టమైన వివరణతో ఆ యాచకుడిని ప్రశ్నించాడు ఆ పెద్దాయన.

తర్వాత స్టేషన్లో రైలు పెట్టెలోనుంచి దిగిన అతను దీర్ఘాలోచనలో మునిగిపోయాడు. ఆ పెద్దాయన మాటలు ఏదో సంచలనాన్ని కలిగిస్తున్నాయి. 'నేను ఎవరికీ, ఏదీ చేయకపోవడం వలన నేను యాచిస్తున్నప్పుడు నాకు ఏమంతగా డబ్బులు లభించడం లేదు. నేను ఎవరికీ, ఏమీ అందివ్వడానికి అర్హత లేనివాడిని అంటూ ఎందుకు

ఆలోచించాలి? ఎన్నిరోజులపాటు, ఏదీ అందివ్వకుండా జనం దగ్గర అడుక్కుంటూవుంటాను? నాకు జనం దానం చేసినట్లయితే, నేను అందుకు బదులుగా జనానికి ఏమైనా చేస్తాను'అంటూ దృఢ చిత్తంతో తీర్మానించుకున్నాడు.

'ఏమి ఇవ్వాలి?' ఈ ప్రశ్నకు ఎటువంటి జవాబు లభించలేదు. పువ్వులబుట్టతో రైలు ఎక్కేందుకు వచ్చిన ఒక వృద్ధురాలిని చూశాడు. గభాల్న అతని మనస్సులో ఒక ఆలోచన. తను అడుక్కుని సేకరించిన మొత్తం డబ్బులను ఆ వృద్ధురాలికి అందించి, గులాబీపువ్వులను కొనుక్కున్నాడు. పాత వెదురుబుట్టను అప్పుగా తీసుకుని, అందులో పువ్వులను పెట్టుకుని మరలా రైలు ఎక్కాడు. అడుక్కోవడం మొదలు పెట్టాడు. తనకు చిల్లర డబ్బులను దానం చేసిన ఒక్కొక్క ప్రయాణీకులకు కృతజ్ఞతలను తెలియజేస్తూ పువ్వును తీసుకోమని చెప్పాడు. కొంతమంది తీసుకోలేదు, కొందరు ఆశ్చర్యంతో తీసుకున్నారు. కొంతమంది రెండు పువ్వులను తీసుకున్నారు. అన్నింటినీ అతను చిరునవ్వులతో ఎదుర్కొన్నాడు. ఆరోజు అతను అడుక్కుంటూ, మిగతా రోజులకంటే ఎక్కువ డబ్బులను సేకరించిన విషయాన్ని అవగతం చేసుకున్నాడు.

ఆ తరువాత అతను ఈ విషయాన్నే కొనసాగించాడు. 'చిల్లర డబ్బులను దానం చేస్తే, పువ్వులను ఇస్తుండే బిచ్చగాడు'అంటూ రైల్లో పేరును పొందేడు. రోజూ గతంలోకంటే ఎక్కువ డబ్బులను సేకరించసాగాడు. ప్రస్తుతం అతను చక్కగా భోజనం చేస్తున్నాడు. ఒకరోజు అతను రైల్లో అడుక్కుంటున్నప్పుడు, అప్పుడు చూసిన పెద్దాయన కూర్చుని వుండటం కనిపించింది. ఆయన ముందుకెళ్ళి అడుక్కుంటూ, ''ఈ రోజు మీకు అందించేందుకు నా దగ్గర పువ్వులు ఉన్నాయి''అంటూ పువ్వులను చూపించాడు.

ఆ పెద్దాయన డబ్బులను దానం చేసి, రెండు పువ్వులను తీసుకున్నాడు. ''ఇంకా ఎందుకు అడుక్కుంటున్నావు? నేనిచ్చిన డబ్బులకు నువ్వు పువ్వులను అందించావు. నువ్వు కూడ నాలాగ వ్యాపారిలాగ మారిపోవచ్చు కదా?''అని అన్నాడు. ఆరోజు ఆ బిచ్చగానికి ఏదో ఒక వెలుగుగా అనిపించగా, రైల్లోనుంచి కిందికి దిగాడు. తన జీవితాన్ని మార్చేందుకు తగిన విజయవంతమైన బాట ద్వారాలు తెరుచుకున్నట్లుగా భావించాడు.

ఐదు సంవత్సరాల తదనంతరం, అదే రైల్లో ఆ పెద్దాయన పయనించసాగాడు. ఖరీదైన తెల్లటి పంచె - చొక్కాను ధరించిన ఒక వ్యక్తి, ఆయన ప్రక్కనే వచ్చి కూర్చున్నాడు.



పెద్దాయనను చూడగానే, గభాల్న లేచి నిలబడి చేతులను జోడించి నమస్కరించాడు. ''నేను మీకు గుర్తున్నానా?'' అని అడిగాడు. అందుకు ఆ పెద్దాయన పెదాలను విరుస్తూ, ''మిమ్మల్ని ఇప్పుడే మొట్టమొదటగా చూస్తున్నాను''అని బదులిచ్చాడు.

''లేదయ్యా, ఇది మూడవసారి''అని చెప్పాడు ఒకప్పటి ఆ బిచ్చగాడు. పాత సంగతులను గుర్తు చేశాడు. ''నన్ను వ్యాపారిగా మారమని చెప్పారు. ఈరోజు నేను చాలా పెద్ద పువ్వుల వ్యాపారిని. ఎన్నో ఊరులకు వెళ్ళి, పువ్వులను కొనుగోలు చేసి, మార్కెట్లకు పంపిస్తున్నాను. ప్రస్తుతం నా దగ్గర వందమంది పని చేస్తున్నారు. ఈ మార్పులన్నీ మీరు చెప్పడం వలన జరిగినవే. నన్ను నేను ఒక బిచ్చగానిగా భావించుకున్నంతకాలం బిచ్చగానిగానే ఉండిపోయాను. వ్యాపారిగా భావించుకున్న మరుక్షణం నుంచి నా జీవితం మారిపోయింది''అంటూ పారవశ్యంతో చెప్పాడు ఒకప్పటి బిచ్చగాడు. అందుకు ఆ పెద్దాయన, ''మనం దేనిని నమ్ముతామో, ఆవిధంగానే మారిపోతుంటాము...''అని కరచాలనం చేస్తూ చెప్పాడు.

నిబద్ధతతో మనం దేనిని చేసినప్పటికీ, ఆవిధంగానే మారిపోతుంటాము. విధివ్రాతను నిబద్ధతతో మార్చేందుకు కొన్ని సూచనలు:

❖ సముద్రమంతా నీరు ఉన్నప్పటికీ, నౌక అనుమతిస్తేనే దానిలోకి సముద్రపు నీరు వెళ్ళేందుకు కుదురుతుంది. మన వ్యథలు, సందిగ్ధతలు, మన అనుమతి లేకుండా మన మనస్సులోకి వచ్చి కూర్చునేందుకు కుదరదు. ఎటువంటి క్లిష్టపరిస్థితులలోనైనా, ఎంతటి దారుణమైన అపజయాలు ఎదురైనప్పటికీ మానసిక వ్యథ తగదు.

❖ అపజయం ఎదురైనప్పుడు కృంగిపోకూడదు. అపజయాలనేవి లేకుండా విజయాలు ఉండవు. మనస్సును నూతనోత్సాహముతో ఉంచుకోండి. దేనినైనా సాధించవచ్చు. కుదరనిది అంటూ ఏమీ ఉండదు. నమ్మకాన్ని కలిగివుండండి. ఆత్మవిశ్వాసాన్ని కలిగివున్నట్లయితే, దేనినైనా సాధించవచ్చు.

❖ ఆలోచనలు ఋజువర్తనతో ఉండాలి. లక్ష్యాలు ఉన్నతమైనవిగా ఉండాలి. కేవలం ఆలోచనలు మాత్రమే విజయాన్ని అందించవు. విజయాన్ని అందుకునేందుకు తగిన పథక రచన చేయాలి. నిరంతర కృషితో తగిన ప్రయత్నాలను చేయాలి.

❖ మీకు ఒక పనిపట్ల ఆసక్తి ఉన్నట్లయితే, ప్రయత్నం దానంతటకు అదే మొదలవుతుంటుంది. దానితో కఠోరశ్రమ కలసిపోవాలి. ప్రయత్నం, కఠోరశ్రమ ఉన్నట్లయితే, విజయం తథ్యం.

❖ తరచుగా సందిగ్ధతకు లోనవుతూ, 'దీనికంటే వేరే పనిలో తప్పకుండా విజయాన్ని అందుకోవచ్చు'అంటూ తీర్మానించుకోకూడదు. స్పష్టతతో పథకరచన చేయాలి. లక్ష్యాన్ని అందుకునేంతవరకు సహనంతో ఉండాలి. ఆ లక్ష్యం పట్ల స్పష్టతను కలిగివుండాలి. లక్ష్యం పట్ల దృఢచిత్తంతో ఉంటుండేవారు ఖచ్చితంగా విజయాన్ని అందుకుంటుంటారు. ●



## బలహీనతలు బాధించవు!

దేనినైనా నిబద్ధతతో చేయాలనుకునేవారికి, వారి యొక్క బలహీనతలు, వారి యొక్క విజయాలను అడ్డుకోవడమనేది జరుగదు. ప్రసిద్ధి చెందిన సంగీత విద్వాంసుడు బీథోవన్‌కు చెముడు సమస్య ఉన్నది. 'సంగీత పరిజ్ఞానం లేనివాడు' అంటూ చిన్నప్పుడు అందరిచేత నిరాకరించబడ్డాడు. అయితే, ఆ తదనంతరకాలంలో ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన సంగీత విద్వాంసుడనే పేరుప్రఖ్యాతులను పొందాడు. అత్యున్నతమైన అమెరికన్ అధ్యక్షులలో ఒకరుగా ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ గుర్తించబడుతున్నాడు. తన పదవీ కాలంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలతో చక్రాల కుర్చీలో కూర్చుని పరిపాలన చేస్తుండేవాడు. చక్రాల కుర్చీలో కూర్చునే, రెండవ ప్రపంచయుద్ధంలో, తమ సైనికదళాలకు సూచనలిస్తూ విజయాన్ని సాధించాడు.

## వదిలేయకుండా కొనసాగించండి!

మొట్టమొదటగా ఈత నేర్చుకున్న వ్యక్తిని గురించి ఒక్కసారి ఆలోచించండి. అందరిలాగానే అతను కూడ సముద్రాలను, నదులను చూసి భయపడివుంటాడు. సరస్సులోకి దూకగానే ''మనం మునిగిపోతాము'' అనే భయంతో బయటకు వచ్చేసివుండొచ్చు. అయితే, పక్షులు, కొన్ని జీవులు నీటిపై ఈదుకుంటూ వెళ్ళడాన్ని చూడగానే, అతనికి నమ్మకం కలిగివుంటుంది. ఆవిధంగానే ప్రయత్నించివుంటాడు. ప్రతిరోజూ విభిన్నముగా కొనసాగిన ప్రయత్నాల వలనే ఒక దశలో తనకు విజయాన్ని అందించి ఉంటుంది. ఎందుకంటే, అతను నిబద్ధతతో చేసిన ప్రయత్నం అది. అందుకే ఖచ్చితంగా విజయాన్ని అందుకున్నాడు.

సాధారణ వ్యక్తులకు, నిబద్ధతతో కూడిన వ్యక్తులకు ఒక చిన్న వ్యత్యాసమే. అందరూ కష్టాలను ఎదుర్కొంటుంటారు. కానీ, సహనంతో నిరంతర ప్రయత్నాన్ని చేసివున్నట్లయితే, దీనిని దాటుకుని విజయాన్ని అందుకుంటామనే నిబద్ధతతో ప్రయత్నించడమే ఆ వ్యత్యాసం. కష్టనష్టాలు, సుఖదుఃఖాలనేవి జీవితంలో ఒక భాగమే. 'వాటిని కూడ సహజమైన ఉత్సాహంతో ఎదుర్కొని, వాటినుంచి బయటపడాలి'అంటూ వీరు భావిస్తుంటారు.





## విధివ్రాతను మార్చేయవచ్చు!

ఏ ఒక్క పనిని కూడ అంకితభావంతో చేయకుండా, ఏదోవిధంగా చేస్తుండేవారు, ఆ యా విషయాలలో ఓడిపోయి విధివ్రాతపై నిందారోపణ చేస్తుంటారు. తన తప్పులకు ఎవరెవరో కారణం అంటూ, కొన్ని కొన్నిసార్లు తమ తప్పులకు ఆ దేవుడే కారణమంటూ చెబుతుంటారు. ఈ ధోరణి కపటమైనది. నిబద్ధతతో ఉన్నట్లయితే, ఏ విధివ్రాతనైనా మార్చేయవచ్చు. చీటిపేకలాట తప్పుడు విషయమే. అందులోనూ ఒక నీతి ఉన్నది.

చీటిపేకల ఆటలో ఒకరికి 13 పేకలు అందుతున్నాయి. ఆ 13 పేకలు ఈ విధంగానే వచ్చి చేరాలని విధివ్రాత అయినట్లయితే, వాటితో ఒకతను ఆడుతూ జయించడమనేది అతని యొక్క తెలివితేటలకు సంబంధించిన విషయం. ప్రతిభ, నిబద్ధత ఉన్నట్లయితే, విధివ్రాతను మార్చేయవచ్చు.



## నిబద్ధతతో కృషి చేసిన వ్యక్తి!

అమెరికాలోని ఒక ఇల్లు అగ్నికి ఆహూతైపోతున్నట్లుగా ఫోన్‌కాల్ రాగానే అగ్ని మాపకదళ సిబ్బంది, తమ వాహనంలో వేగాతివేగంగా అక్కడకు చేరుకున్నారు. ఇంటి ముందుకు చేరుకోగానే వాహనం నుంచి జెఫ్ క్లార్క్ క్రిందికి దిగాడు. ఇంట్లోకి వెళ్ళాడు. మిగతా సిబ్బంది బయటనుంచి నిప్పును ఆర్పేందుకు ప్రయత్నిస్తుంటే, 'ఇంట్లో ఎవరైనా చిక్కుకుపోయారా?'అనే విషయాన్ని ఇంట్లోకి వెళ్ళి వెదకాల్సిన బాధ్యత జెఫ్ క్లార్క్‌ది. ఒక కిటికీని విరగ్గొట్టి లోపలకు దూకాడు. దట్టమైన పొగల మధ్య కళ్ళు మంటలుపుడుతుండగా, ఆ ఇబ్బందిని తట్టుకుంటూ అన్ని గదులలో వెదికాడు. లోపల భయంకరమైన ఆకృతిలో ఒక కుక్క, మరణభయంలో అరుస్తూ నిలబడివుంది. దాని యొక్క ఆకృతిని, ఎత్తును చూడగానే అతనికి భయంగా అనిపించింది. ఎంతోమందిని కాపాడిన అతనికి, ప్రస్తుతం ఒక కుక్కను కాపాడాల్సిన బాధ్యత.

'దీనిని ఎత్తుకుంటే, మనం దానిని కాపాడుతున్నామని అది అర్థం చేసుకుంటుందా? లేకపోతే నన్ను కరుస్తుందా?'అనుకుంటూ అతని మనస్సులో గందరగోళం. 'ఏం జరిగినా ఫర్వాలేదు. అగ్నిలో చిక్కుకున్న ఒక ప్రాణిని కాపడటం మన బాధ్యత'అనుకుంటూ ఆ కుక్క దగ్గరకు వెళ్ళాడు. దాని తలపై చేతులతో రుద్దుతూ, అలాగే దానిని భుజాలపైకి ఎక్కించుకుని, కిటికీలోనుంచి బయటకు దూకాడు. ఆ కుక్కను భద్రంగా ఒకచోట కూర్చోబెట్టి, మంటలను ఆర్పేందుకు మిగతా సిబ్బందితో కలసిపోయాడు.

మంటలను పూర్తిగా ఆపేసిన తదనంతరమే క్లార్క్‌కు ఆ కుక్క గుర్తుకొచ్చింది. మరలా దానివైపు చూశాడు. ఆ కుక్క అతనివైపు పరుగులు పెట్టుకుంటూ వచ్చింది. పరుగులు పెట్టుకుంటూ వచ్చిన ఆ కుక్క, ఆప్యాయతానురాగాలతో క్లార్క్ వదనంపై ముద్దు పెట్టింది. జంతువులు కూడ భావోద్వేగాలను వ్యక్తీకరిస్తుంటాయనే విషయాన్ని చూపిస్తోన్న ప్రపంచ ప్రసిద్ధ చెందిన దృశ్యంలాగ ఆ దృశ్యం మారిపోయింది.

## కలను వెదికించిన నిబద్ధత!

ఆధునికయుగంలో అత్యుత్తమ శాస్త్రవేత్తగా, పరిశోధకునిగా మైఖేల్ ఫారడే కీర్తించబడుతున్నాడు. విద్యుత్తు, విద్యుదయస్కాంతానికి సంబంధించిన పరిశోధనలే నేడు వాహనాలు, రైళ్ళను నడిపేందుకు వెనుకనున్న ప్రధాన కారణం. ఆయన ఆవిష్కరించిన పరిశోధనలే స్మార్ట్‌ఫోన్ నుంచి దృశ్యశ్రవణ యంత్రం వరకు అన్నింటికీ ఉపయోగపడుతున్నాయి.

లండన్ నగరంలోని ఒక మురికివాడలో, నిరుపేద కుటుంబంలో జన్మించాడు మైఖేల్ ఫారడే. పేదరికంతోనున్న కుటుంబం, నత్తి సమస్య, అతని చదువును అడ్డుకున్నాయి. 13 యేళ్ళప్రాయంలో ఒక ముద్రణ సంస్థలో పనికి చేరాడు. అప్పుడు కూడ తను సైన్స్ గ్రంథాలను చదవడం మానేయలేదు. సైన్స్ పట్ల ఆయనకు అమితమైన ఇష్టం. సైన్స్ పుస్తకాలను చదవడం ద్వారా అతని మనస్సులో పరిశోధనల పట్ల ఆసక్తి పెరిగింది.

ముఖ్యంగా విద్యుత్ విషయాలను గురించి చదివిన ఆయనకు, హంఫ్రీడేవి శాస్త్రవేత్తకు సహచరునిగా పనిచేయాలని ఆశ. సరిగ్గా చదువుకోలేని ఫారడేకి, హంఫ్రీడేవి ప్రయోగశాలలో చేరేందుకు అనుమతి లభించలేదు. ఎన్నోసార్లు ప్రయత్నాలను చేసి, చివరగా తన ప్రతిభను నిరూపించి, డేవి అనుచరునిగా ఉద్యోగంలో చేరాడు.



ఇద్దరూ కలగలసిపోయి విద్యుత్‌తో పనిచేయగల యంత్రాన్ని రూపొందించారు. ఒకేరోజు ప్రపంచవ్యాప్తంగా కీర్తిప్రతిష్టలు.

ఆ ప్రయోగశాలలో ఎంతోమంది శాస్త్రవేత్తలు ఉన్నప్పటికీ, డేవి మరణానంతరం ఫారడే అధ్యక్ష బాధ్యతలను స్వీకరించాడు. డైనమో మొదలైన పలు ఆవిష్కరణలు జరిగాయి. నిబద్ధత ఉన్నట్లయితే, ఎటువంటి సవాళ్ళనైనా ఎదురొడ్డి ప్రతిభకు తగిన గొప్ప అవకాశాలను పొందవచ్చనే విషయానికి మైఖేల్ ఫారడే అత్యుత్తమ ఉదాహరణ! ●

# మారని నిబద్ధతతో జీవించుదాం!

ప్రారంభకాలములో ఒక కారు అనేది విచిత్రమైన ఆకృతిలో ఉంటుండేది. నాలుగు సైకిల్ చక్రాలను బిగించి, అలాగే ఒక యంత్రాన్ని జోడించి, కారును రూపొందించారు. అది వేగంగా నడువలేదు. దానికంటే గుఱ్ఱాలు వేగంగా పరుగులు పెడుతుండటముతో, గుఱ్ఱపుబండ్లలో పయనించేందుకే చాలామంది ఇష్టపడుతుండేవారు.

అయితే కారును రూపొందించిన హెన్రీఫోర్డ్, 'ఇకపై ఇదే భవిష్యత్తులో ప్రపంచానికి పయన వాహనం'అనే విషయాన్ని గ్రహించాడు. ఆయన అమితమైన నిబద్ధతతో, కారుల యొక్క నిర్మాణ శైలిని మార్చేయాలనుకున్నాడు.

ఇతరులు తయారుచేస్తుండే కారులు ఖరీదైనవిగా ఉన్నాయి. అయితే, కారులను అందరూ ఉపయోగించేవిధంగా అందుబాటులో ఉండాలని ఫోర్డ్ ఆశించాడు. ఆయన స్నేహితులు, ఆయనకు రెండు విధాలైన ఆలోచనలను చెప్పారు. 'ధర తక్కువ పరికరాలను ఉపయోగించండి. అత్యుత్తమ కార్మికులను నియమించి, అతి తక్కువకాలములో కారులను ఉత్పత్తి చేయండి'అని చెప్పారు.

రెండు ఆలోచనలను ఫోర్డ్ నిరాకరించాడు. ధర తక్కువ పరికరాలను ఉపయోగిస్తే, కారు యొక్క నాణ్యత తగ్గిపోతుంది. అత్యుత్తమ కార్మికులను నియమించినట్లయితే, కొంతమందిని మాత్రమే సంస్థ నమ్ముతూ ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతుంటుంది.

అందువలన ఆయన 'అసెంబ్లీలైన్'అనే కొత్త పద్ధతిని పరిచయం చేశాడు. అంటే, ఒక్కొక్క భాగం, ఒక ప్రదేశంలో కొంతమంది చేత ఉత్పత్తి చేయబడుతుంటాయి. అవి ఒక్కొక్కటిగా బిగించబడుతూ, కారు పూర్తి ఆకృతిని పొందుతుంది. తత్ఫలితంగా ఆయన కారులను వేగాతివేగంగా, అధికంగా తయారు చేసేందుకు కుదిరింది. తక్కువ ధరకు విక్రయించేందుకు కుదిరింది. ఇప్పటివరకు కర్మాగారాలలో అనుసరించబడుతోన్న అత్యుత్తమ పద్ధతిగా ఇది అనుసరించబడుతోంది. తన స్వీకరించిన పరిశ్రమలో ఫోర్డ్‌కు వున్న నిబద్ధతే సాధనలు చేయించింది.

పరిపూర్ణమైన, అర్థవంతమైన జీవితాన్ని జీవించడమనేది బహు దూర పయనం. అందుకు సహనం, నిబద్ధత కావాలి. పలువురికి జీవితంలో కొన్ని కొన్ని సమయాలలో విరక్తి భావన ఏర్పడుతుంటుంది. ''ఎలాగ ఉన్నారు?''అని అడిగితే, ''ఏదో బండినడుస్తోంది'' అంటూ శోకతప్త హృదయంతో చెబుతుంటారు. తమ యొక్క పనులను నిబద్ధత లేకుండా చేస్తుంటారు. జీవితంలో నిబద్ధత కావాలి. బంధుమిత్రులతో కలసిపోవడంలో నిబద్ధత కావాలి. చదువు, ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ దేనిని చేసినప్పటికీ, అందులో తప్పనిసరిగా నిబద్ధత చూపించాలి.

ఆవిధంగా ఉండేందుకు కొన్ని సూచనలు :

- ఒక్కొక్కరి జీవితానికి ఒక అర్థం ఉంటుంది. ప్రజలకు ఉపయోగపడే ఆవిష్కరణలను గురించి పరిశోధించడం ఒక శాస్త్రవేత్త యొక్క పని. విద్యార్థినీవిద్యార్థులను చక్కదిద్దడం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల పని. మంచి పథకాలను ప్రజలకు చేరవేయడం, ప్రభుత్వ ఉద్యోగుల పని. మీ పని యొక్క అర్థం ఏమిటి? అనే విషయాన్ని కనిపెట్టండి. మీ యొక్క బలం ఏమిటి? దేనిపట్ల అమిత ఆసక్తిని కలిగివున్నారు? ఏ పనిని చేస్తే, మీకు అమితమైన సంతోషం లభిస్తోంది? మీరు ఏ యే విషయాలను విలువైనవిగా భావిస్తుంటారనే విషయాన్ని అనుసరించే దానిని తీర్మానించండి.
- మీ యొక్క పని లేక శ్రమ, ఎటువంటి ప్రభావాన్ని ఏర్పరచాలని ఎదురుచూస్తున్నారు? దాని ద్వారా మీ యొక్క లక్ష్యాలను తీర్మానించుకోండి. పనిని దాటుకుని మీకు ఇష్టమైన కాలక్షేపం, పార్ట్‌టైం జాబ్, సామాజిక సేవ అంటూ దేనికోసమైనాసరే, మీ సమయాన్ని వెచ్చించండి. మీరు చేస్తుండే ఏ ఒక్క పని అయినాసరే, మీకు అమితానందాన్ని, మానసికతృప్తిని కలిగించాలి. దానిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకోండి. ఆ విషయంలో స్పష్టతను కలిగివుండాలి. మీరు చేస్తుండే పని ద్వారా మీకు మానసిక సంతృప్తి మాత్రమే కాదు, మీ యొక్క పురోగమనం కొనసాగుతుండాలి.





● మనుషులు సమూహంగా జీవించేందుకే జన్మించినవారు. మనం ఏ పనినైనా నిబద్ధతతో చేసేందుకు, మన చుట్టూవున్న పలువురు సాయపడుతుంటారు. మనలను అభినందిస్తూ, మన పనులను ఉత్సాహంగా ప్రోత్సహిస్తుండే కుటుంబసభ్యులు, బంధుమిత్రులు మొదలైనవారు అత్యంతావశ్యకం. వారితో అర్థవంతమైన బంధాలను ఏర్పరుచుకునేందుకు ప్రయత్నించండి. ఎప్పటికీ ఆ యా బంధాలు బ్రద్దలైపోకుండా తగిన జాగ్రత్తలను పాటించండి.

● ఎటువంటి పరిస్థితులలోనైనా నిబద్ధత లోపం లేకుండా కృషి చేసేందుకు, ఉత్సాహవంతమైన మానసిక స్థితి అత్యంతావశ్యకం. అపజయాలను విజయాలకు తగిన మార్గాలుగా చూడండి. లోపాలను, నేర్చుకునేందుకైన అవకాశాలుగా భావించండి. కొత్త కొత్త పరిస్థితులను ఎటువంటి సంకోచం లేకుండా స్వీకరించండి. 'ఇదే నా హద్దు' అంటూ భావించకుండా 'దీనిని దాటుకుని వెళ్తేనే అభివృద్ధి'అనే ఆశావహ భావనను పెంపొందించుకోండి.

● ఎప్పుడూ కొత్త కొత్త విషయాలను ప్రయత్నించి చూడటం మీ మనస్సును విశాలంగా మార్చేస్తుంటుంది. ఆసక్తి, నిబద్ధత తగ్గని వ్యక్తిగా మిమ్మల్ని మార్చేస్తుంటుంది. కొత్త ప్రదేశాలకు వెళ్లి, రండి. కొత్త వ్యక్తుల పరిచయాలను పెంచుకోండి. ఇప్పటివరకు చేయని సాహసాలను కొత్తగా చేసి చూడండి. కొత్త అనుభవాలను వెదకడమనేది మీ జీవితాన్ని ఆసక్తికరంగా మార్చేస్తుంటుంది.

● ఉత్సాహం, నిబద్ధత తగ్గకుండా కృషి చేయాలంటే, అందుకు శరీరం, మనస్సు సాయపడాలి. రెండింటి ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధను పాటించండి. ఆరోగ్యవంతమైన జీవనవిధానం, పోషకాలతో కూడిన ఆహారం, శారీరక వ్యాయామం అంటూ శ్రద్ధ వహించండి.

● పదును పెట్టబడిన గొడ్డలే చక్కగా నరుకుతుంటుంది. మీ కృషి సరిగ్గా ఉండాలని అనుకున్నట్లయితే, తగినంత విశ్రాంతిని తీసుకుని, మరలా మీరు శక్తిని పొందాలి. మంచి నిద్రపోవాలి. యోగ, ధ్యానం, మంచి విషయాలతోనున్న పుస్తకాలను చదవడం అంటూ మిమ్మల్ని మీరు సరిదిద్దుకోండి.

● నేర్చుకోవడమే అభివృద్ధికి తగిన మూలసూత్రం. మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ, దానికి చెందిన కొత్త కొత్త విషయాలను నేర్చుకోండి. ప్రపంచస్థాయిలో జరుగుతోన్న మార్పులను తెలుసుకుంటుండేవారు, ఏకాలంలో కూడ స్తబ్దంగా ఉండిపోవడం లేదు. వారి యొక్క కృషి కొనసాగుతూనేవుంటుంది.

● రవాణా సరిగ్గా ఉండేందుకు కొన్ని కొన్ని నిబంధనలు రూపొందించబడ్డాయి. రహదారులలో వాహనాల పయనాలు చక్కగా ఉండేందుకు అవి ఉపయోగపడుతున్నాయి. అదేవిధంగా మీ జీవితంలో కార్యనిర్వహణకు కొన్ని నియమాలు అత్యంతావశ్యకం. మీకంటూ కొన్ని నిబద్ధతతో కూడిన నియమాలను మీరే రూపొందించుకోండి. దేనికోసమైనా ఏ ఒక్క నియమాన్ని దాటకూడదు. 'ఇతనిలాగ నిబద్ధతతో జీవిస్తుండే మనిషిని వేరే ఎక్కడా చూసేందుకు కుదరదు'అనే పేరును పొందండి.

ఏదో ఒక అత్యుత్తమమైన తరుణం కోసం, మంచి పరిస్థితి ఎదురుపడాలనుకుంటూ వేచియుండవద్దు. 'దీనిని చేయాలి'అని తీర్మానించుకున్నట్లయితే, వెనువెంటనే దానిని చేయడాన్ని మొదలుపెట్టండి. ఈరోజు చేసినదానికంటే, రేపటికి మరింతగా బాగా చేయాలని ఒక్కొక్క రోజూ భావించండి. ఏ విషయంలోనైనా నిబద్ధత తగ్గిపోకుండా జీవించాలి. ●

# నిబద్ధతే ముఖ్యం గుర్తింపు!

చేస్తుండే పనులే ఒక్కొక్కరికి గుర్తింపును అందిస్తుంటాయి. విమానాన్ని నడుపుతుండే వ్యక్తి పేరు ఎవరికీ తెలియకపోయినప్పటికీ, అతడిని 'పైలెట్'అంటూ చేస్తుండే పనిని అనుసరించే పిలుస్తుంటారు. కారును నడుపుతుండే వ్యక్తి డ్రైవర్, వంటలు చేసే మనిషి చెఫ్, ఒక సంస్థ యొక్క కార్యనిర్వహణను చేయిస్తుండే వ్యక్తి మేనేజింగ్ డైరెక్టర్ అంటూ పలువురు తాము చేస్తుండే పనినే గుర్తింపుగా కలిగివుంటుంటారు.

అదేసమయంలో మనం చూపిస్తుండే నిబద్ధతే, మనలను అత్యుత్తమమైనవారిగా మార్చేస్తుంటుంది. 'ఇతనిలాగ చాలా రుచిగా బిర్యానీ వండే వ్యక్తిని ఈ నగరంలోనే చూడలేము'అంటూ ఒక వ్యక్తిని గురించి పేర్కొన్నప్పుడు, అది సదరు వ్యక్తి యొక్క నిబద్ధతను వ్యక్తీకరిస్తుండే కీర్తిపతాకం. 'మనం వండే వంటలు, మిగతావారు చేసే వంటలకంటే రుచిగా ఉండాలి. ఆ వంటలను తింటుండేవారి కడుపు, మనస్సు నిండిపోవాలి'అనే నిబద్ధతను, ఆసక్తిని చూపిస్తూ అతను వండినందువల్లనే ఇలాంటి ఘనత వహించిన గుర్తింపు లభిస్తోంది.


ఆసక్తి, నిబద్ధత మనస్సులోనుంచి వస్తుంటాయి. వాటిని కృత్రిమముగా రూపొందించేందుకు కుదరదు. ఒకవేళ ఆవిధంగా చేసినట్లయితే, మనలను మనమే మోసం చేసుకున్నట్లు. నిజంగా మీకు ఆసక్తి వున్న ఒక విషయంలో ప్రతిభాపాటవాలను పెంచుకుని, నిబద్ధతతో కృషి చేసినట్లయితే, మీరు అందుకోలేనిది అంటూ ఈ ప్రపంచంలోనే ఏదీ ఉండదు.

దేనిని గురించో ఆసక్తిని కలిగివుంటూ, సంబంధంలేని ఇంకొక విషయంపట్ల నిబద్ధత కలిగివున్నట్లయితే, ఎటువంటి ఫలితం లభించదు. దీనిని గురించి ఒక కథ ఉంది. భర్తను కోల్పోయిన ఒక భార్య, భార్యను కోల్పోయిన ఒక భర్త ఉన్నారు. ఇద్దరూ పరస్పర అంగీకారంతో పునర్వివాహం చేసుకున్నారు. ఆ మహిళకు ఒక కూతురు ఉన్నది. ఆ పురుషునికి ఒక కుమారుడు ఉన్నాడు. 'ఇద్దరు పిల్లలను తమపిల్లలుగా పెంచాలి. వేరేపిల్లలు వద్దు'అంటూ తీర్మానించుకున్నారు.

'తల్లి ప్రేమ లేకుండా పెరుగుతుండే తన భర్త కుమారుడు వేదన చెందకూడదు'అంటూ భావించిన ఆ మహిళ, తన కూతురు కంటే ఆ బాలునిపట్ల అధికమైన ప్రేమాభిమానాల్ని కురిపించింది. అయినప్పటికీ, తన కూతురులా ఆ బాలుడు ఉత్సాహముగా లేడు. సరిగ్గా ఆడుకోవడము లేదు. సరిగ్గా చదువుకోవడము లేదు. దీని వెనుకనున్న కారణం ఏమిటనే విషయం ఆ తండ్రికి అర్థం కాలేదు.

ఆ విషయమై దీర్ఘాలోచనలో మునిగిపోయాడు.

ఒకరోజు అతను ఇంట్లో కూర్చుని, తన కార్యాలయ పనులను ముగించి, ఆలస్యంగా నిద్రపోయేందుకు సిద్ధమవుతుండగా, అందు వెనుకనున్న కారణం అర్థమయ్యింది. ఆ మహిళ, తన భర్త కుమారుడిని తన ప్రక్కనే పడుకోబెట్టి నిద్రపోతోంది. అయితే కొంచెం దూరంలోనున్న కూతురు దగ్గగానే, అంతటి నిద్రలో కూడ ఆమె తనకు తెలియకుండానే, తన చేతులను తన కూతురుపై పెట్టింది. 'తన కుమారునిపై, తన భార్య ఎంతటి ప్రేమాభిమానాలను కురిపించినప్పటికీ, ఆమె ప్రేమాభిమానాలు కూతురుపైనే అధికంగా ఉన్నాయి. అటువంటి ప్రేమాభిమానాలను తన కుమారునిపై చూపించినప్పుడే, తనను చక్కగా పెంచేందుకు కుదురుతుంది'అంటూ ఆ తండ్రి అవగతం చేసుకున్నాడు. కాబట్టి నిజమైన నిబద్ధతను దాచిపెట్టేందుకు ఏమాత్రం కుదరదు.



అదేవిధంగా, మీరు నిబద్ధతతో ఉంటుండే ఒక విషయంలో, మీ యొక్క పురోభివృద్ధిని ఏ ఒక్కరూ అడ్డుకోలేరు. దీనికి సంబంధించి ఇంకొక కథ ఉంది. ఒక గ్రామంలో కొత్తగా ఆలయాన్ని నిర్మించే పని జరుగుతోంది. గ్రామస్థులందరూ అందుకోసం తమ పొదుపు మొత్తాలలో కొంత భాగాన్ని విరాళాలుగా అందించారు. ఆ గ్రామం లోనే అత్యంత నిరుపేద అయిన ఒకతను, తన దగ్గరున్న పొదుపు మొత్తాన్ని విరాళంగా అందించాడు. ఆ ఊరులోనున్న గొప్ప ధనవంతుడు, 'నావల్ల అయినది ఇస్తాను' అంటూ తన పొదుపు మొత్తంలో ఒక శాతాన్ని మాత్రమే అందించాడు. అతను అందించినది కొన్ని లక్షలు. ఆ నిరుపేద ఇచ్చినది వేయి రూపాయలు కూడ కాదు.



ఇద్దరూ ఒకేరోజున చనిపోయి స్వర్గానికి చేరుకున్నారు. ఆ నిరుపేదను స్వర్గం ద్వారంలో దేవదూతలందరూ పరుగులు పెట్టుకుంటూ వచ్చి పూలదండలతో అలంకరించి, గౌరవమర్యాదలతో లోపలకు పిలుచుకుని వెళ్ళారు. ధనవంతునికి ఎటువంటి గౌరవమర్యాదులు లేకుండా సాధారణంగా లోపలకు రమ్మని పిలిచారు. ఆ ధనవంతునికి కోపం నషాళానికి అంటింది.

''దేవుడా! నీకు గుడిని కట్టించేందుకు అన్ని లక్షలను అందించాను. అందుకోసం నా వంతు ప్రయత్నాలను చేశాను. ఇతను కనీసం వేయి రూపాయలను కూడ అందివ్వలేదు. అతనికి మాత్రం ఘనస్వాగతం. నాకు ఎటువంటి గౌరవమర్యాదలు లేవు. నన్నెందుకు అవమానపరుస్తున్నారు?''అంటూ కోపంతో అరిచాడు.

దేవుడు నవ్వుతూ అతనితో, ''ఆ నిరుపేద తన దగ్గరున్న పొదుపు మొత్తాన్నంతా దానం చేశాడు. గుడి కోసం తన దగ్గరున్న పొదుపు మొత్తాన్నంతా ఇచ్చేయాలనే నిబద్ధత అతని మనస్సులో ఉంది. అయితే నువ్వు మాత్రం నీ దగ్గరున్న ధనంలో ఒక శాతాన్ని మాత్రమే విరాళంగా అందించావు. 'ఊరులో అందరికంటే ఎక్కువ మొత్తాన్ని అందించాను' అనే గొప్పదనం కోసమే ఆ విరాళాన్ని అందించావు. అంతేతప్ప, నీకు భక్తి, నిబద్ధత లేవుగా?''అంటూ జవాబిచ్చాడు.

దేనిపట్ల నిబద్ధత ఉన్నదో, దానిని చేయడం ద్వారా మనకు మంచి ఫలితాలు లభిస్తుంటాయి. నిబద్ధతతో పనులను చేస్తుండే మనుషులలో కొన్ని సాధారణ లక్షణాలు ఉంటుంటాయి :


❖ తమ అంతరాత్మ నడిపించే బాటలో వెళ్తున్నాము; మనస్సు చెప్పే విషయాలను చేస్తున్నామనే పారవశ్య భావన వారి యొక్క మనస్సులలో ఉంటుంటుంది. ఒక్కొక్క క్షణం తాము చేస్తోన్న పనిని ఇష్టపడుతూ ఉత్సాహంతో చేస్తుంటారు.

❖ వారు ధైర్యంతో ఉంటుంటారు. ధైర్యం అనేది శారీరక దారుఢ్యంతో అందరితో పోట్లాడటం కాదు. 'ఇందులో మనం తప్పకుండా విజయాన్ని సాధించగలం' అంటూ విశ్వసిస్తుండే ఒక విషయాన్ని స్థిరచిత్తంతో చేసేందుకు, నిత్యం ఎన్నెన్నో సమస్యలు ఎదురైనప్పటికీ, వాటికి ఎదురొడ్డి నిలిచి పురోగమించేందుకు ధైర్యం అవసరమవుతుంటుంది. ఇతరులు ఏవో సందేహాలను వ్యక్తీకరించినప్పటికీ, నిరాశావహంగా మాట్లాడినప్పటికీ, ఏమాత్రం వాటిని పట్టించుకోకుండా తమ యొక్క పని పట్ల శ్రద్ధాభక్తులతో ఉంటుండేవారికి ధైర్యము కావాలి. నిబద్ధతతో ముందుకు సాగుతున్నప్పుడు, ఆ ధైర్యం దానంతటకు అదే ఏర్పడుతుంటుంది.

❖ నిబద్ధత, ఆసక్తి, ప్రతిభ కలిగిన ఒక రంగంలో ఇతరులను దాటుకుని ప్రథమస్థానాన్ని పొందేందుకు ఖచ్చితంగా స్థిరచిత్తం కావాలి. సందిగ్ధత లేకుండా నిర్ణయాలను తీసుకుని, విభిన్నంగా ఆలోచిస్తూ వినూత్నంగా చేస్తూ, దానిని పొందాలి.

❖ ఎప్పుడూ మనస్సు ఆశావహభావంతో ఆలోచిస్తూ వుండాలి. ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, భయంతో వెనక్కి తగ్గకుండా, స్పష్టతతో పథక రచన చేసి, పురోగమించేందుకు ఇటువంటి మానసికస్థైర్యం అత్యంతావశ్యకం. ●

# మీకు ఏ విషయంలో నిబద్ధత?



'జీవితంలో మనం ఏవిధంగా ఎదగాలి?' అనే విషయమై ఒక్కొక్కరికి ఒక్కొక్క కల ఉంటుంది. నిబద్ధతతో ప్రయత్నించినట్లయితే, ఖచ్చితంగా దానిని అందుకోవచ్చు. ఈ విషయమై పలువిధాలైన ఊహాగానాలు ఉన్నాయి. 'ఒకరికి ఒకే ఒక కల మాత్రమే ఉండేందుకు కుదురుతుంది' అనేది ఒక ప్రాథమిక ఊహ.

అది నిజం కాదు. ఒక్కొక్క ప్రాయంలో, ఒక్కొక్క పరిస్థితికి తగిన విధంగా కలలు మారుతూనేవుంటాయి. చిన్నవయస్సులో మనం కంటుండే కలలు, అనుభవం పెరిగేకొలదీ మారుతుంటాయి. ఆసక్తి, ప్రతిభ విభిన్నమైనవి. ఒకరికి విమానాన్ని నడపాలనే ఆసక్తి ఉండవచ్చు. అయితే, అతనికి భవననిర్మాణంలో ప్రతిభ ఉన్నట్లయితే, అతను భవననిర్మాణ శిల్పిగా (ఆర్కిటెక్ట్) మారడమనేది సులభం. వేగంగా బంతిని విసిరే క్రికెట్‌వీరునిగా మారాలనే ఆసక్తితో, క్రికెట్ మైదానానికి చేరుకున్నాడు సచిన్ టెండూల్కర్. అయితే తనకు బ్యాటింగ్ చేయడంలో అమితమైన ప్రతిభ ఉంది. ఆ విషయాన్ని గమనించిన శిక్షకుడు, సచిన్‌ను ఆ దిశలో ప్రతిభను పెంచుకోమని ప్రోత్సహించగా, సచిన్ అందుకు తగినవిధంగా కృషి చేసినందువల్లనే ప్రపంచంలోనే అత్యున్నత బ్యాట్స్‌మేన్‌గా పేరుప్రఖ్యాతులను పొందాడు.

ఈవిధంగా తన యొక్క ఆసక్తిని, ప్రతిభను విభజించి చూడగలిగినట్లయితే, మీరే మీ యొక్క కలలను గుర్తించేందుకు కుదురుతుంది. వాటిని చేరుకునేందుకైన మార్గాలను కూడ తీర్మానించేందుకు కుదురుతుంది. జీవితంలో సంతోషం, మానసికతృప్తి, మన కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవడం ద్వారా లభిస్తుంటాయి.

జీవితం యొక్క లక్ష్యంగా, కలగా మీరు భావిస్తుండే ఒక విషయాన్ని మీరు ఏవిధంగా గుర్తించడానికి కుదురుతుంది? ఈ విషయమై కొన్ని సూచనలు.

- ఏదో ఒక వినోద కార్యక్రమాన్ని కాలక్షేపం కోసం చూస్తున్నప్పుడు లభించే అదే స్థాయి సంతోషానందాలు, మీరు పనులను చేస్తున్నప్పుడు మీకు లభిస్తుంటాయి.
- ఆ పనిని ఆనందోత్సాహాలతో చురుకుగా చేస్తుంటారు.
- ప్రాతఃకాలాన్నే హెచ్చరిక గంట (అలారమ్) మ్రోగడానికి ముందుగానే నిద్ర లేస్తుంటారు. ఆరోజు చేయాల్సిన పనులను తలుచుకుంటూ ఉత్సాహంతో ఆ యా పనులను ముగిస్తుంటారు. ఈ విషయంలో ఏమాత్రం వాయిదా వేయడం జరుగదు.
- ఎక్కువసేపు పడుకునే ఉంటుండటం, ఊరంతా చక్కర్లు కొడుతుండటం, స్నేహితులతో బాతాఖానీ మొదలైనవాటికంటే, పని చేయడం ద్వారానే మీకు అధికమైన సంతోషం లభిస్తుంటుంది. నిత్యం మీ మనస్సు పని గురించే ఆలోచిస్తుంటుంది.
- రోజూ పనికి ఉత్సాహంగా వెళుతుంటారు. 'ఈ పనిని ఎందుకు చేస్తున్నామో?' అనే అలసట ఎదురుపడదు. ఆదివారం సెలవురోజు ముగిసి, సోమవారంలో అందరి మనస్సులలో తలెత్తుతుండే విసుగు మీ దరిదాపులకు రానేరాదు. పని పట్ల అంకితభావాన్ని, నిబద్ధతను కలిగివుండటమే ఇందువెనుకనున్న కారణం.
- పని చేయడాన్ని మొదలుపెట్టారంటే, ఏమాత్రం కాలం పరుగెత్తడాన్నే పట్టించుకోరు.
- మీరు చేస్తోన్న పనిలో లభిస్తుండే ఒక చిన్న పురోగతిని కూడ ఒక పెద్ద సాధనగా భావిస్తూ సంతోషిస్తుంటారు.
- ఎటువంటి సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, దారుణమైన అపజయాలను ఎదుర్కొన్నప్పటికీ, మీరు చేస్తోన్న పని నుంచి ఒక్క అడుగును కూడ వెనక్కి వేయరు.
- 'దీనిని చేయడంకంటే వేరే ఏదో ఒక పనిలో చేరుదాం' అనే భావన ఎట్టి పరిస్థితులలో మీ మనస్సులో తలెత్తదు.
- ఈ పనిని చేయడం ద్వారా ఎంత డబ్బును సంపాయించవచ్చు, ఏ స్థాయికి పేరుప్రఖ్యాతును పొందవచ్చు అనుకుంటూ పథక రచన చేయరు. 'మన పనిని చక్కగా చేయాలి' అని మాత్రమే ఆలోచిస్తుంటారు. ఆ భావనే మీకు అన్నింటినీ అందిస్తుంటుంది. పని పట్ల మీలోనున్న నిబద్ధతే ఇందుకు కారణం. ●



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


RAMRAJ
mrithu®
TOWELS
SOFT LIKE
Foam
STORE LOCATION
Shop Online at
www.ramrajcotton.in
MRITHU PREMIUM
BATH TOWELS
BAMBOO
TOWELS
SIGNATURE
TOWELS
TERRY
TOWELS
STRIPED & CHECKERED
TOWELS
SUPER SOFT & SUPER ABSORBENT
Available at Ramraj Showrooms and All Leading Textile Shops

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-07-2025. Posted at Tirupur BPC on 5th of every month.

